
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



నందన్ ఎలక్ట్రానిక్స్
సెల్ నెం. 9949010118
డీలర్స్ ఇన్ : సెక్యూరిటీ సిస్టం, సీసీ కామెరాస్, బయోమెట్రిక్ అండ్ ఫైర్ సేఫ్టీ


Opp. Water Tank, Durga Nagar Junction, Mailrdevpally, Hyderabad-05



విజయవాడ VIJAYAWADA | సంపుటి : 24 Vol.No : 24 | సంచిక : 237 Issue No : 237 | ది. 27-11-2025 Date : 27-11-2025 | గురువారం Thursday | పేజీలు : 8 Pages : 8 | వెల : రూ.1/- Rs.1/-


# హక్కులతో పాటు విధులూ ఉంటాయి : గవర్నర్ అబ్దుల్ నజీర్

● రాజ్ భవన్‌లో జరిగిన 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్.




**విజయవాడ, నవంబర్ 26 (వార్తాప్రభ) :** రాజ్ భవన్‌లోని దర్బార్ హాల్‌లో బుధవారం జరిగిన 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజంయ్యారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భంగా మాత్రమే కాకుండా, దేశ పౌరులలో రాజ్యాంగ విలువలను ప్రోత్సహించడానికి కూడా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని గవర్నర్ అబ్దుల్ నజీర్ తన ప్రసంగలో అన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన ప్రాథమిక హక్కులు మరియు స్వేచ్ఛలను పరిరక్షించడంలోనూ, సమ సమాజానికి నిర్మాణానికి, వ్యక్తిగత హక్కుల పరిరక్షించడంలోనూ రాజ్యాంగం కీలక పాత్ర పోషిస్తుందని గవర్నర్ అన్నారు.భారత రాజ్యాంగం ప్రాథమిక హక్కులకు ప్రత్యేక పాత్రను ఇచ్చినప్పటికీ, హక్కులు మరియు విధులు నాణేనికి రెండు వైపులా ఉంటాయని, ప్రజలకు సంక్రమించిన హక్కులతో పాటు సంబంధిత విధులు కూడా ఉంటాయని గమనించాలని గవర్నర్ అన్నారు. ముందుగా, గవర్నర్ అబ్దుల్ నజీర్ భారత రాజ్యాంగ ప్రధాన శిల్పి భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరియు రాజ్యాంగ ముసాయిదా కమిటీ సభ్యులకు పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. తర్వాత రాజ్యాంగం ప్రియంబల్ ను సమావేశానికి హాజరయిన అతిథులతో గవర్నర్ చదివించారు. ఈ కార్యక్రమంలో ప్రథమ మహిళ శ్రీమతి సమీరా నజీర్, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు, న్యాయ అధికారులు, వివిధ చట్టబద్ధ సంస్థల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. అనంత రాము మరియు ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# ఏపీ-లింక్ ను ఆర్థికంగా బలోపేతం చేయండి

● సమర్థవంతంగా రోడ్ల నిర్వహణ
● పాత్ హెూల్ ఫ్రీ రహదారులే ప్రాధాన్యత
● స్టేట్ ఫస్ట్ -డెవలప్మెంట్ ఫస్ట్ అని ప్రజాప్రతినిధులు గుర్తించాలి
● రహదారులు భవనాల శాఖ పై సమీక్షలో సీఎం చంద్రబాబు



**అమరావతి,నవంబర్ 26 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ లాజిస్టిక్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ - ఏపీ లింక్ సంస్థను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రాష్ట్రంలోని రహదారులను గుంతలు లేకుండా తీర్చిదిద్దడమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతా అంశమని సీఎం స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఆర్ అండ్ బి శాఖపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..."ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేయబోతున్న ఏపీ-లింక్ సంస్థ ద్వారా పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేయాలి. ఇప్పటి నుంచే దీనిపై ప్రణాళికలు రూపొందించాలి. లాజిస్టిక్స్ కార్పోరేషన్ ను బలోపేతం చేసే క్రమంలో రహదారులు భవనాల శాఖకు వివిధ మార్గాల్లో వచ్చే ఆదాయాలను ఎంత వరకు వినియోగించుకోవచ్చో చూడాలి. లాజిస్టిక్స్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తే సంస్థ ఆర్థికంగా బలోపేతం చేయడానికి మార్గం సుగమం అవుతుంది. అప్పుడు రాష్ట్రంలోని రహదారుల నెట్ వర్క్ తో పాటు ఇతర మౌలిక సదుపాయాలను అద్భుతంగా తీర్చిదిద్దవచ్చు."అని సీఎం చెప్పారు.

**రోడ్ల నిర్మాణంలో నాణ్యత... ఇంజనీర్లకు జవాబుదారీతనం..** "రోడ్ల నిర్మాణం, నిర్వహణ, పాత్స్ హెూల్స్ ఫ్రీ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. రాష్ట్రంలో గుంతల్లేని రోడ్లనేవి రాష్ట్రంలో కన్పించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. రోడ్ల నిర్మాణంలో, నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు తప్పకుండా చూసుకోవాలి. అలాగే కాంట్రాక్టర్లు ఏదైనా తప్పు చేసినా... నాణ్యతలో రాజీ పడినా అలాంటి కాంట్రాక్టర్లను గుర్తించాలి. ఇక ఇంజనీర్లు కూడా జవాబుదారీతనంతో పని చేయాలి. ఈ ఏడాది మార్చిలో ఆమోదించిన రోడ్ల నిర్వహణ, పాత్ హెూల్స్ పనులు 10 నుంచి 15 శాతం మేర పనులు పూర్తయ్యాయి. అలాగే ఇటీవలే ఆమోదించిన పనులు వచ్చే నెల నుంచి ప్రారంభించేలా చర్యలు తీసుకోండి. ఇప్పటి వరకు ఆమోదాలు పొందిన పనులు వచ్చే ఏడాది నాటికి పూర్తయ్యేలా చూడాలి. అలాగే రోడ్ల పరిస్థితి ఎలా ఉందో ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసుకోవాలి. దీని కోసం డ్రోన్లు, లైడార్ సర్వే అవసరమైతే శాటిలైట్ సర్వేల ద్వారా రోడ్ల పరిస్థితి ఎలా ఉందన్న అంశాలను పరిశీలించటంతో పాటు పనులు ఏ విధంగా జరుగుతున్నాయోననే విషయాన్ని గుర్తించాలి. దీని కోసం టెక్నాలజీని వినియోగించుకోవాలి. మొంథా తుఫానులో నష్టపోయిన రోడ్లు, బ్రిడ్జిల పునర్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి. ఇప్పటికే కొన్నింటిని చక్కదిద్దాం... పెండింగులో ఉన్న పనులను కూడా వెంటనే చేపట్టాలి. పీపీపీ విధానంలో చేపట్టనున్న రోడ్ల జాబితా వెంటనే సిద్ధం చేయాలి. నిబంధనల ప్రకారం వయబులిటీ గ్యాప్ ఫండింగ్ ఏయే రోడ్లకు ఇవ్వగలమనేది పరిశీలించాలి. వైట్ టాపింగ్ రోడ్ల నిర్మాణంపై పైలెట్ ప్రాజెక్టులు చేపట్టాలి."అని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**నేషనల్ హైవేల పనుల్లో జాప్యం జరగకూడదు..** "రాష్ట్ర రోడ్లతో పాటు... నేషనల్ హైవేల విషయంలోనూ అధికారులు దృష్టి పెట్టాలి. నిరంతరం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలి. భూసేకరణ మొదలుకుని ఇతర అంశాల్లో కేంద్రానికి పూర్తిగా సహకరించాలి. ఏ మాత్రం జాప్యం జరగడానికి వీల్లేదు. అలాగే స్టేట్ ఫస్ట్... డెవలప్మెంట్ ఫస్ట్ అనే విషయాన్ని ప్రజాప్రతినిధులు అంతా గుర్తించాలి."అని సీఎం వివరించారు. ఈ సమీక్షకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఆర్ అండ్ బి, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# సహకార వ్యవస్థలో రాజకీయాలు ఉండకూడదు

● ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే వారుండాలి ● గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పాడిపరిశ్రమది గొప్ప పాత్ర ● పాడి రైతులకు విలువ జోడింపులో శిక్షణ ఇవ్వాలి ● భారత గౌరవ 13వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు స్పష్టీకరణ ● విజయా డైరీ ది అద్భుత ప్రస్థానమని అభినందన ● కృష్ణా మిల్క్ యూనియన్ వజ్రోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు





**హనుమాన్ జంక్షన్, నవంబర్ 26 (వార్తాప్రభ) :** ప్రజాస్వామ్యంలో సహకార వ్యవస్థ చాలా గొప్పదని, అందులో రాజకీయాలు ప్రవేశించకూడదని భారత గౌరవ 13వ మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు. బుధవారం ఆయన కృష్ణాజిల్లా వీరవల్లిలో కృష్ణా మిల్క్ యూనియన్ వజ్రోత్సవాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ "ప్రజాస్వామ్య వ్యవస్థలో సహకార వ్యవస్థ చాలా మంచిది. అయితే సహకార వ్యవస్థలో రాజకీయాలు ప్రవేశించకూడదు. రాజకీయాలు ప్రవేశిస్తే ఈ వ్యవస్థ దెబ్బతింటుంది. అని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించేవారుండాలన్నారు. కృష్ణా మిల్క్ యూనియన్ రాజకీయాలతో నిమిత్తం లేకుండా ఎప్పటికప్పుడు ఎన్నికలు జరిపి పాల ఉత్పత్తిని పెంచుతూ ఆ ఉత్పత్తి సాధించిన లాభాలను రైతులకు పంచుతూ విజయాల బాటలో నడుస్తోందని అభినందించారు. ఈ సందర్భంగా దేశంలో క్షీర విప్లవానికి నాందిపలికిన వ్యక్తి, పాలసహకార సంఘాలకు బీజం వేసిన వ్యక్తి శ్రీ సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ అని గుర్తుచేస్తూ ఆయనకు నివాళులు అర్పించారు. స్వాతంత్ర్యం తర్వాత వివిధ సంస్థాలను దేశంలో కలిపి ఏక్ భారత్ ను నిర్మించిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ అని చెప్పారు. ఈ సందర్భంగా జమ్మూకశ్మీర్ లో 370 అధికరణం రద్దు చేసిన ఘట్టాలను వెంకయ్యనాయుడు గుర్తు చేసుకున్నారు. 370 అధికరణం రద్దు తీర్మానం ముందుగా రాజ్యసభలో ఆమోదం పొందిందని, నాడు తాను భారత ఉపరాష్ట్రపతిగా, రాజ్యసభ ఛైర్మన్ గా ఉన్నానని గుర్తు చేసుకున్నారు. బీజంతో గత పాతికేళ్ళలో భారతదేశంలో హరిత విప్లవాన్ని మించి క్షీర విప్లవం అభివృద్ధి చెందినట్లు నీతిఆయోగ్ వెల్లడించిందని, 1990లో అమెరికా పాల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉండగా ప్రస్తుతం దాన్ని భారత్ అధిగమించిందని వెంకయ్యనాయుడు చెప్పారు. 2050 నాటికి అమెరికాలో ఉత్పత్తి అయ్యే పాలకు రెట్టింపు పాలను భారత్ ఉత్పత్తి చేస్తుందన్న అంచనా పాడిరైతులకు బలాన్ని, భరోసాను అందిస్తుందన్నారు. "పాలసహకార సంఘాలు గ్రామీణ ఆర్థికవ్యవస్థకు బలమైన ఊతంగా ఉన్నాయి. మన దేశ జనాభాలో అత్యధిక భాగం గ్రామీణ ప్రాంతాలలోనే నివసిస్తున్నారు. అందుకే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అయితేనే, దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. వ్యవసాయం ఒక్కోసారి వాతావరణ పరిస్థితుల వల్ల నష్టాలు తెచ్చినా, పాడి పరిశ్రమ అనేది రైతు కుటుంబాలకు నిత్యం, నికరమైన ఆదాయాన్ని అందిస్తుంది. ఆ మధ్య రైతు ఆత్మహత్యల నేపథ్యంలో హైదరాబాద్ లోని "మేనేజ్ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్ టెన్షన్ మేనేజ్ మెంట్)" ఒక పరిశోధన చేసింది. దీని ప్రకారం పాడి ఉన్న రైతులు ఆత్మహత్యలకు పాల్పడలేదు. అంటే వ్యవసాయానికి దన్నుగా రైతులు ఇలాంటి అదనపు ఆదాయ మార్గాల మీద దృష్టి కేంద్రీకరిస్తే సమస్యలు ఉండవు. ఇక్కడ మనందరికీ తెలియాల్సిన మరో అద్భుతమైన విషయం ఏమిటంటే... దేశంలో వ్యవసాయ రంగం ఆదాయంలో నాలుగోవంతు పాడి ద్వారానే వస్తోంది. అయితే రైతులు కేవలం పాలను ఉత్పత్తి చేసి అమ్మడంపై మాత్రమే ఆధారపడకూడదు. పాలను పెరుగు, నెయ్యి, పన్నీర్, స్వీట్స్ వంటి ఉత్పత్తులుగా మార్చే విలువ జోడింపు ప్రక్రియలలో వారికి మరింత శిక్షణ ఇవ్వాలి. విలువ జోడింపు అనేది అదనపు ఆదాయాన్ని ఇస్తుంది, స్థానిక ఉపాధిని పెంచుతుంది." అని వెంకయ్యనాయుడు సూచించారు. పాడి పరిశ్రమ అంటేనే గ్రామీణ మహిళల సమర్థతకు ప్రతీక అని, మారుతున్న అవసరాలకు అనుగుణంగా మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం ద్వారా, ప్రత్యేకంగా పాల ఉత్పత్తికి సంబంధించి మహిళా సహకార సంఘాలను ప్రోత్సహించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని చెప్పారు. త్వరలోనే భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడం ఖాయమని, ఇది వేగవంతం కావాలంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసుకోవాలని, ఇలాంటి సహకార సంఘాలు దీనిపై దృష్టిపెట్టాలి అని సూచించారు. విజయ సహకార సంఘం విజయప్రస్థానం స్ఫూర్తిదాయకమని, 1965లో కేవలం 646 లీటర్ల పాల సేకరణతో మొదలైన కృష్ణా మిల్క్ యూనియన్ నేడు ఏటా 11 కోట్ల లీటర్ల పాలను సేకరిస్తూ అద్భుతమైన ప్రగతి సాధించిందని శ్రీ వెంకయ్యనాయుడు అభినందించారు. రెండు లక్షల మంది పాడి రైతు కుటుంబాలకు ఈ సంస్థ వెన్నుదన్నుగా ఉండడం మంచి విషయమన్నారు. సమర్థ నాయకత్వంతో, కార్యదక్షతతో 'విజయ' ను విజయాల బాట పట్టిస్తున్నారని కృష్ణా మిల్క్ యూనియన్ ప్రెసిడెంట్ చలసాని ఆంజనేయులు, మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వరబాబు లను, ఇతర పాలక మండలి సభ్యులను, పాడిరైతులను వెంకయ్యనాయుడు అభినందించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుడు కామినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.50,000 కోట్ల పవర్ స్కామ్

- మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర ఆరోపణ



**హైదరాబాద్,నవంబర్ 26 (వార్తాప్రభ) :** మాజీ మంత్రి హరీష్ రావు మళ్ళీ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర ఘాటు విమర్శలు చేశారు. ఇప్పటికే ల్యాండ్ స్కాం బయట పెట్టిన తమ పార్టీ, ఇప్పుడు రాష్ట్రంలో పెద్ద ఎత్తున జరుగుతున్న పవర్ స్కాంను వెలుగులోకి తీసుకురానున్నట్లు ఆయన ప్రకటించారు. అక్షరాల రూ.50 వేల కోట్ల భారీ మోసం జరుగుతోందని, దీనిలో 40 శాతం కమీషన్ తీసుకుంటున్నారని హరీష్ రావు ఆరోపించారు.రాష్ట్రంలో విధాన నిర్ణయాల కోసం నిర్వహించాల్సిన కేబినెట్ సమావేశాలు, ఇప్పుడు పంపకాల కోసం మాత్రమే జరిగుతున్నాయన్నారు. ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశాలు వరుసగా భూ స్కాం, పవర్ స్కాం కోసం జరిగాయని ఆయన విమర్శించారు. తమ పార్టీ ఇప్పటికే రూ.5 లక్షల కోట్ల ల్యాండ్ స్కాం ను బయట పెట్టినా, ప్రభుత్వం దానిపై ఒక్క సమాధానం కూడా చెప్పలేదని హరీష్ రావు మండిపడ్డారు. రామగుండం, పాల్వంచ, మక్తల్ పవర్ ప్లాంట్లలో రూ.50 వేల కోట్ల భారీ అవకతవకలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. "రేవంత్ ప్రభుత్వం చేసే ప్రతి పనిలో ఒక మిషన్ ఉంటుంది.. ఆ మిషనే కమిషన్" అని వ్యాఖ్యానిస్తూ, సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలలో ప్రజల ప్రయోజనం కంటే స్వప్రయోజనాలే ఎక్కువగా కనిపిస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే అరాచకం రాజ్యమేలుతుందని కేసీఆర్ గతంలో చెప్పిన విషయం ఇప్పుడు నిజమవుతోందని హరీష్ వ్యాఖ్యానించారు. వాటాల విషయంలో తలెత్తిన అంతర్గత తగాదాల వల్ల మంత్రులే రోడ్డెక్కే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నిస్తే వెంటనే డర్టీ పాలిటిక్స్‌కు తెర తీస్తున్నారని ఆరోపించారు. ఎన్టీపీసీ తక్కువ ధరకే విద్యుత్ అందించేందుకు సిద్ధంగా లేఖ రాసినా, రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం ఎందుకని ప్రశ్నించారు. ఎన్టీపీసీ ప్రతిపాదనను ఎందుకు తిరస్కరించారో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దామరచర్లలో పవర్ ప్లాంట్ నిర్మాణంపై గతంలో తీవ్రంగా విమర్శించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. "కమీషన్ కోసమే కోమటిరెడ్డి పెదవులు మూసుకున్నారా?" అని హరీష్ వ్యంగ్యంగా ప్రశ్నించారు. పథకాల అమలుకు డబ్బుల్లేవని ప్రభుత్వం చెప్పుకుంటూనే, వేల కోట్లతో 2,400 మెగావాట్ల పవర్ ప్లాంట్లను డబుల్ కాస్ట్‌తో నిర్మించడం అంటే కమీషన్ల కోసం చేస్తున్న ప్రాజెక్టులేనని ఆయన ఆరోపించారు.

# ప్రపంచ దేశాలన్నింటికన్నా భారత రాజ్యాంగం మిన్న : ప్రొఫెసర్ దివాకర్ బాబు

● సిద్ధార్థ న్యాయ కళాశాలలో సీబీసీ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం







**విజయవాడ (పి.ఐ.బి.), నవంబర్ 26 (వార్తాప్రభ) :** ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, ఐక్యత, సమగ్రతలకు పెద్దపీట వేస్తూ అనేకమంది మేధావుల కృషి ఫలితంగా రూపం పోసుకున్న భారత రాజ్యాంగం ప్రపంచంలోని పలు ప్రజాస్వామ్య దేశాల కన్నా మిన్న అని శ్రీమతి వెలగపూడి దుర్గాంబ సిద్ధార్థ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ దివాకర్ బాబు అన్నారు. కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో కళాశాలలో జరిగిన రాజ్యాంగ దినోత్సవం 76వ వార్షికోత్సవంలో ఆయన మాట్లాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బిఎన్ రావు వంటి మహనీయులు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి సూత్రాలకు ప్రాధాన్యతనిచ్చారని దివాకర్ బాబు తెలిపారు. అందుకే, విన్స్టన్ చర్చిల్ ,ఐవర్ జర్నింగ్స్ వంటి పాశ్చాత్య మేధావులు విమర్శించినప్పటికీ, 80 దేశాలు అమలు చేస్తున్న రాజ్యాంగాల అధ్యయనంలో భారత రాజ్యాంగం మౌలిక అంశాలు 76 ఏళ్లగా చెక్కు చెక్కుచెదరకుండా నిలిచాయని తేలిందని వివరించారు. మతాలవారీ గ్రంథాలు వేరైనా, అన్ని మతాలకు, వర్గాలకు అనువర్తించే గ్రంథం భారత రాజ్యాంగమని, ఆ రాజ్యాంగ సూత్రాలను స్ఫూర్తిదాయకంగా తీసుకొని వికసిత్ భారత్ వైపుగా ఎదగాలని దివాకర్ బాబు వివరించారు. న్యాయ విద్యార్థులు రాజ్యాంగ సూత్రాలను అవపోసన పట్టాలని రాజ్యాంగ స్ఫూర్తిని వారి దైనందిన జీవితంలో భాగంగా మార్చుకోవాలని సూచించారు. సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ రమేశ్చంద్ర మాట్లాడుతూ, భారత రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకుని, భారత ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి, సంక్షేమానికి వివిధ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని వివరించారు. 2047కల్లా భారత్ వికసిత దేశంగా అభివృద్ధి చెందడానికి ప్రతిపౌరుడూ తమ బాధ్యతలను నిర్వర్తించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రం వివిధ వర్గాలకు అందిస్తున్న పథకాలను ప్రజలలోకి సమర్థంగా తీసుకెళ్లడానికి న్యాయ విద్యార్థుల సహకారం కూడా అవసరమని విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగ దినోత్సవంలో భాగంగా కళాశాల ఆవరణలో భారత రాజ్యాంగ రూపకల్పన, పరిణామ క్రమం, మహిళల పాత్ర విశిష్ట లక్షణాల మీద ఏర్పాటు చేసిన ప్రదర్శనను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. భారత రాజ్యాంగ పీఠికను రమేశ్చంద్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యా సంబంధిత విజయాలను సాధించిన కళాశాల విద్యార్థులకు, ప్రొఫెసర్ దివాకర్ బాబు, ఆర్ రమేష్ చంద్ర బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతరులు మరియు న్యాయ విద్యార్థులు పాల్గొన్నారు.

# బి.బి.ఏ. లో స్ఫూర్తిదాయకంగా రాజ్యాంగ దినోత్సవం






**విజయవాడ, నవంబర్ 26 (వార్తాప్రభ) :** 75వ జాతీయ రాజ్యాంగ దినోత్సవమును బెజవాడ బార్ అసోసియేషన్ లో ఘనంగా నిర్వహించినారు. బెజవాడ బార్ అసోసియేషన్ ప్రాంగణంలో రాజ్యాంగ పీఠిక నమూనాను ఏర్పాటు చేసి ఒరిజినల్ భారతీయ రాజ్యాంగం పుస్తకమును ప్రజల కోసం ప్రదర్శనకు ఉంచగా కోర్టుకు వచ్చిన న్యాయవాదులు మరియు కక్షిదారులు మరియు ఇతరులు అందరూ భారతీయ రాజ్యాంగ పీఠికను చేతిలో పూని రాజ్యాంగ పీఠిక నమూనా వద్ద వేలమంది ఫోటోలు దిగినారు. తొలిగా జ్యుడీషియరీ ఆదేశాల మేరకు ఉదయము 10 గంటల సమయం లో కోర్టు ప్రాంగణంలోని న్యాయమూర్తులు, న్యాయ ఉద్యోగులు అందరూ దేశభక్తితో భారతీయ రాజ్యాంగ ప్రియాంబుల్ ప్రతిజ్ఞను చేశారు. తదనంతరం విజయవాడ న్యాయమూర్తులు అందరూ వచ్చి రాజ్యాంగ పీఠిక నమూనాను తిలకించి తదనంతరం రాజ్యాంగ రూపకర్త అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి నివాళులర్పించారు. బెజవాడ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎ కె బాష ఆధ్వర్యంలో భారత రాజ్యాంగంలో మహిళా ప్రాముఖ్యతపై సీనియర్ న్యాయవాదులతో గోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో మనం జీవించడానికి ప్రాథమిక హక్కులను పొందుపరిచారని వాటిలో ఆర్టికల్ 13 మరియు 25 లో మత స్వేచ్ఛని కల్పించారని. రాజ్యాంగంలో పొందుపరిచిన ఈ ప్రాథమిక హక్కుల విశిష్టతను కాపాడటం కోసమే సుప్రీంకోర్టు వారు ముద్దాయిల అరెస్టును ఖండించి 41 ఏ నోటీసును జారీ చేయాలని సూచించారని అంతేకాకుండా ఆర్టికల్ 370 కూడా రద్దుచేసి కాశ్మీర్ ని పూర్తి రాష్ట్రంగా ప్రకటించారని ఉపన్యాసించి భారత రాజ్యాంగం రూపకర్త అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు అందరం కలిసికట్టుగా కృషి చేద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రెండవ కన్స్యూమర్ ఫోరం చైర్మన్ అయిన వల్లభ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం మనకి ఎన్నో హక్కులను స్వేచ్ఛను కల్పించిందని వాటిని దుర్వినియోగం చేయకుండా అంబేద్కర్ ఆశయాలను సాధించటం కోసం ఉపయోగించుకోవాలని కోరారు. కన్స్యూమర్ ఫోరం సభ్యురాలు శ్రీమతి శశికళ మాట్లాడుతూ ప్రియాంబుల్ లో మొదటి పదం మనం అన్న దాని గురించి అందరం ఆలోచించాలి అని అందరూ కలిసిమెలిసి జీవించటమే ఈ మనం ఉద్దేశం అని చెప్పారు. ప్రముఖ న్యాయవాది ఎస్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఈ బెజవాడ బార్ అసోసియేషన్లో ఈ విధంగా భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జరపటం ఎంతో శుభ పరిణామం అని అందరూ న్యాయవాదులు అందరూ ఈ విధంగా దేశభక్తిని మరొకసారి చాటుకుంటున్నామని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటానికి సహకరించిన సీనియర్ నాయకులు న్యాయవాది నామాల కోటేశ్వరరావు ని అభినందించారు. ఈ కార్యక్రమానికి జాయింట్ సెక్రెటరీ శ్రీమతి వరాహ లక్ష్మీ మరియు గవర్నింగ్ బాడీ, ప్రముఖ న్యాయవాది చలసాని అజయ్ కుమార్ గారు, ఏ ఎస్ ఎస్ రాంప్రసాద్ గారు హజరత్ అయ్యా గుప్తా , సంపద దుర్గా శ్రీనివాస్ , మట్ట జయకర్ రాంబాబు మరియు సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ ఉత్సవాలలో పాల్గొన్న ఎస్ ఐ రామకృష్ణ దంపతులు





**విస్సన్నపేట,నవంబర్ 26 (వార్తాప్రభ) :** స్థానిక శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణ ఉత్సవ మహోత్సవ వేడుకలలో ఎస్ ఐ రామకృష్ణ దంపతులు పాల్గొన్నారు. ఆలయ వ్యవస్థాపకులు పసుపులేటి అంజయ్య నాయుడు జయశ్రీ దంపతుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వేలాది మంది భక్తుల మధ్య స్వామి వారి కళ్యాణం భారీ స్థాయిలో జరిగింది. మార్గశిర మాసం షష్టి రోజున సుబ్రహ్మణ్య షష్టిని జరుపుకుంటామని దీనినే స్కంద షష్టి అని పిలుస్తారని భక్తిశ్రద్ధలతో సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిని ఆరాధిస్తే కోరికలు నెరవేరతాయని ఆపదలన్నీ తొలగిపోతాయని సంతానం కోరుకునే యువతులు స్వామి వారి పూజలు నిర్వహిస్తారని కళ్యాణం కానీ యువత ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని వేద పండితులు తెలియజేశారు. ఉషోదయ వేళలలో పసుపులేటి అంజయ్య నాయుడు జయశ్రీ దంపతులు స్వామివారికి నిత్య పూజా కార్యక్రమాలలో భాగంగా అభిషేకాలు అర్చనలు ఆలయ పూజారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం 10 గంటల 16 నిమిషాలకు స్వామివారి కళ్యాణము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో కళ్యాణమును వీక్షించి అనంతరం అన్నప్రసాదం అందుకున్నారు.

## కేజీ 250 రూపాయలు చిన్న రసాలు



**విస్సన్నపేట,నవంబర్ 26 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో రోటి పచ్చళ్లకు ఊరగాయలకు ప్రసిద్ధమైన టెంకె పట్టిన మామిడి చిన్న రసాలు అందుబాటులోకి వచ్చాయని టిడిపి మాజీ పట్టణ అధ్యక్షులు మర్రి బోయిన వెంకటేశ్వరరావు అలియాస్ చిన్నోడు తెలియజేశారు. దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల వారికి భవన నిర్మాణ కార్మికులకు రైతన్నలకు రెడీమేడ్ టేస్టీ ఫుడ్ మామిడి రోటి పచ్చడి మాత్రమేనని ఆయన చెప్పారు. వివాహాది శుభకార్యాలకు నవంబర్ నెలలో విస్తరపై మామిడి రోడ్డు పచ్చడి లేదా ముక్కల ఊరగాయ చేర్చడం అంటే నూటికి నూరు శాతం మార్కులు పప్పు ప్లస్ మామిడి ముక్కల ఊరగాయకు మాత్రమే అని ప్రాథమిక స్థానం సంతరించుకుంటుందన్న విషయం విషయంసర్వత్ర తెలిసిందేనన్నారు. కేజీ 250 రూపాయలు ధర ఉన్న కాపు తక్కువగా ఉన్న సమయంలో డిమాండ్ ను బట్టి ధర ఉంటుంది అని పచ్చల ప్రియులకు ప్రస్తుతం ఉన్న ధర ప్రామాణికం కాదన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించిన వేదవ్యాస్



**పెడన,నవంబర్ 26 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలంలోని గంద్రం గ్రామానికి చెందిన గుడివాడ అనుమ కుమారికి ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ 4,28,785 రూపాయల చెక్ ను టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేద వ్యాస్ బుధవారం అందజేశారు. అనారోగ్యానికి గురయిన బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. సహకరించిన ముఖ్యమంత్రికి చంద్రబాబు కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

## శ్రీశైలం బోర్డు నెంబర్ రమణ కు ఘన సన్మానం



**విస్సన్నపేట,నవంబర్ 26 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ విజయంలో తన వంతు కృషి చేసిన రాజనీతిజ్ఞుడు శ్రీశైలం బోర్డు మెంబర్ రమణకు ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు పట్టు శాలువ, సుగంధ పరిమళాలు వెదజల్లే పుష్పగుచ్ఛంలతో ఘన సన్మానం నిర్వహించారు.

## పెరికీడు లో సుబ్రమణ్య షష్టి సందర్భంగా ప్రత్యేక పూజలు



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 26 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం పెరికీడు నాలుగురోడ్ల కూడలిలో వేపచెట్టు దిమ్మమీద వేంచేసి వున్న శ్రీవల్లి దేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఆలయం లో బుదవారం సుబ్రహ్మణ్య షష్ఠి సందర్బంగా సూర్య నాగరాజు సుశీల కుమారి దంపతుల ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణం వైభవంగా జరిగింది ఈకార్యక్రమంలో నండూరు సత్యవెంకటేశ్వర శర్మ, నక్కబాబు ,పుట్టి రాంబాబు, మహిళలు పెద్దఎత్తున పాల్గున్నారు.

## శ్రీ ఉమా సమేత సోమేశ్వర స్వామి ముఖద్వారం నిర్మాణానికి శంకుస్థాపన

- రామచంద్రపురం నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి సుభాష్ కృషి
- కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం వెల్లడి





**కె.గంగవరం,నవంబర్ 26 (వార్తాప్రభ) :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చొరవతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గం కె గంగవరం మండలంలోని సుందర పల్లి గ్రామం లో ఉన్న శ్రీ ఉమా సమేత సోమేశ్వర స్వామి ముఖ ద్వారం నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన జరిగింది. మంత్రి సుభాష్ సూచన మేరకు కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, సీఎంఆర్ షాపింగ్ మాల్ వైజాగ్ మేనేజర్ మల్లెల బాబ్జి, కూటమి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ గౌతమి గోదావరి నది ఒడ్డున వెలసిన శ్రీ ఉమా సమేత సోమేశ్వర స్వామి ముఖద్వారం నిర్మాణం కోసం మంత్రి సుభాష్ సిఎంఆర్ షాపింగ్ మాల్( వైజాగ్) వారిని కోరడం జరిగిందని, ఈ మేరకు సిఎంఆర్ ద్వారా సుందరపల్లిలో ముఖ ద్వారం నిర్మించేందుకు అవకాశం కలిగిందన్నారు. నియోజవర్గ అభివృద్ధి కోసం మంత్రి సుభాష్ ప్రభుత్వ పరంగానే కాకుండా, సి ఎస్ ఆర్ నిధులు, వ్యక్తిగతంగా కూడా అభివృద్ధి చేయటం ఆనందకరమన్నారు. నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా మంత్రి సుభాష్ నిత్యం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు శీరెడ్డి సత్తిబాబు, ఎంపీటీసీ తాడాల జానకి రామయ్య, అడపా వెంకటేశ్వరరావు, అడపా సత్తిబాబు, సుంకర ఉదయ్ కుమార్, సలాది సత్తిబాబు, రంకిరెడ్డి మణికంఠ, అమలకట్ట బుల్లియ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పటి వరకు ఒక లెక్క ఇప్పటినుండి కంపాస్ ప్రాజెక్టు లెక్క



**విస్సన్నపేట,నవంబర్ 26 (వార్తాప్రభ) :** సొంత ఇంటి కలల సాకారం కొరకు సమాజంలో ప్రతి వ్యక్తి ఎన్నో కలలు కంటారని వాటి సహకారం చేయగలిగే వన్ అండ్ ఓన్లీ ప్రాజెక్ట్ కంపాస్ (దిక్సూచి) ప్రాజెక్ట్ అని సంస్థ చైర్మన్ కె వెంకటరమణ మీడియా సమావేశంలో చెప్పారు. 40 అడుగుల రోడ్డు రెండు వైపులా డ్రైనేజీ సిస్టం సుగంధ పరిమళాలు వెదజల్లే ఫల పుష్ప ఔషధ మొక్కల ఏర్పాటు నైపుణ్యం కలిగిన వాస్తు పండితులు మరియు ఇంజనీర్లు సంయుక్త సహాయ సహకారాలతో ప్రతి ప్లాటు ఈశాన్యం తిరిగి ఉండే విధంగా ఏర్పాటు అన్ని అప్రూవల్స్ తో పాటు పిల్లలకు ఆట స్థలం పెద్దల వాకింగ్ నకు పార్కింగ్ ఏరియా తదితర సౌకర్యాలు తూర్పు ఆగ్నేయంలో ఇంటర్ నుండి పిజి వరకు చదువుకునేందుకు శ్రీశ్రీ కాలేజ్, ఎల్ కేజీ నుండి టెన్త్ వరకు వాక్ బుల్ డిస్టెన్స్ లో సెయింట్ తెరిసా, శ్రీశ్రీ హైస్కూల్ లు, అన్ని అవసరాలకు అందుబాటులో విద్యుత్ వాటర్ బిల్లులతోపాటు రెవెన్యూ అగ్రికల్చర్ తదితర ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు గ్రామ సచివాలయం (2), గ్రేటర్ కమ్యూనిటీకి అనువుగా నాలుగు సెట్లు నుండి ఐదు సెంట్లు నర వరకు అందుబాటులో ఆకర్షనీయమైన ప్లాట్లు టువే రహదారులు సర్వాంగ సుందరంగా వినూత్నంగా అందరికీ నచ్చే విధంగా సువిశాలమైన రోడ్లతో మీ ముందుకు తేవడం జరిగిందన్నారు. అతి త్వరలో మున్సిపాలిటీ కాబోతున్న మేజర్ గ్రామపంచాయతీ విస్సన్నపేటకు అన్ని అనుమతులతో భవన నిర్మాణం సులభతరం చేసేందుకు మీ చెంతకు వచ్చింది మీ మా మన కంపాస్ (దిక్సూచి ) రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ అని ఆమె చెప్పారు. వేద పండితులు నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తంలో వెంచర్ ను ఉప సర్పంచ్ మందపాటి సత్యనారాయణ రెడ్డి ప్రారంభించగా సంస్థ చైర్మన్ వెంకట రమణ వెంకటేశ్వరరావు దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వైసిపి నాయకులు కోటేశ్వరరావు, రెడ్డిగూడెం మాజీ ఎంపీపీ మైలమాల కాంతారావు, జి జె వి ప్రసాద్ తదితరులు ప్రారంభోత్సవ పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## రైతు సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



**నందిగామ,నవంబర్ 26 (వార్తాప్రభ) :** కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలి.కార్మికులకు నష్టం చేసే4 లేబర్ కోడ్లు రద్దు చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం నవంబర్ 26 దేశవ్యాప్త పిలుపులో భాగంగా స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద రైతు సమస్యలను తక్షణమే పరిష్కరించాలనీ కోరుతూ రైతు సంఘ నాయకులు ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి పివి ఆంజనేయులు,చిరుమామిళ్ల హనుమంతరావు,కే గోపాల్ లు మాట్లాడుతూ 2021 డిసెంబర్ 9న రైతు సంఘాలకు వ్రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా కేంద్రప్రభుత్వం ద్రోహపూరితంగా వ్యవహరిస్తున్నది. అప్పటి నుండి సి2ం50 మద్దతు ధరల చట్టంకోసం రైతులు, వ్యవసాయ కార్మికుల రుణ విముక్తి కోసం సంయుక్త కిసాన్ మోర్చా అనేక పోరాటాలు సాగిస్తూ వచ్చింది. ఎన్.డి.ఏ. ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా మార్కెట్ చట్టాలను,మొత్త విద్యుత్ రంగాన్ని ప్రైవేట్పరం చేసే ఆలోచనలో ఉన్నది.కార్పొరేట్ల కోసం రైతులకు తగిన నష్టపరిహారం ఇవ్వకుండా భూసేకరణకు పూనుకొంటున్నది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల కార్మికుల హక్కులన్నీ కాలరాస్తూ పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లు తీసుకువచ్చింది . కార్మికులకు తీవ్ర నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి.ఈస్థితిలో సంయుక్త కిసాన్ మోర్చా, సెంట్రల్ ట్రేడ్ యూనియన్ల యాక్షన్ కమిటీ వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్య వేదికలు నవంబర్ 26న దేశవ్యాప్తంగా సామూహిక రాయభారాలు, ప్రదర్శనలు చేపట్టాలని నిర్ణయించడం జరిగింది.కేంద్రప్రభుత్వం 2021 డిసెంబర్ 9న ఇచ్చిన హామీ ప్రకారం సి2ం50ప్రకారం పంటల మద్దతు ధరలు చట్టం అమలు చేయాలని తదితరు డిమాండ్లతో కూడిన మెమొరండం ఆర్డీవో కార్యాలయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చనుమోలు సైదులు,తుమ్మల నాగేశ్వరావు, గుమ్మల ఏడుకొండలు, సయ్యద్ ఖాసిం,ఎర్ర శీను,కోటా కృష్ణ,దంతాల వెంకటేశ్వర్లు,బొడ్డు రాము,గోపినాయక్,తదితరులు పాల్గొన్నారు

## అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం

- సుందరాపల్లిలో రైతన్నా...మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం.





**కె. గంగవరం,నవంబర్ 26 (వార్తాప్రభ) :** రామచంద్రపురం నియోజవర్గం కె గంగవరం మండలం సుందరపల్లి గ్రామంలో బుధవారం రైతన్నా...మీ కోసం.. కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, తీసుకువచ్చిన మార్పులను వివరించారు. ఇంటింటికి వెళ్ళి రైతులకు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, రైతులకు కలిగిన లబ్ది వివరించి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతుల ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందేశ పత్రాలను రైతులకు అందజేసారు. ఈ సందర్భంగా పంచ సూత్రాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ది రమేష్ దంపతులు చేతులు మీదుగా వైభవంగా సుబ్రహ్మణ్య షష్ఠి

### సొరంగంపై కొండ ప్రాంతానికి బారులు తీరిన భక్తులు





**విజయవాడ పశ్చిమ,నవంబర్ 26 (వార్తాప్రభ) :** శ్రీ మీనాక్షి కన్స్ట్రక్షన్స్ అధినేత పెద్ది రమేష్ దంపతులు చేతులు మీదుగా చిట్టినగర్ సొరంగం పై కొండప్రాంతంలో "సుబ్రహ్మణ్య షష్ఠి" బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. మార్గశిర మాసంలో వచ్చే శుక్ల పక్ష షష్ఠి రోజున జరుపుకునే పండుగ. ఈ రోజును "స్కంద షష్ఠి" అని కూడా అంటారు. అందుకే హైందవులు సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ఆరాధిస్తారు. ఈ రోజు శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం వైభవంగా నిర్వహణ జరిగింది. జీర్ణావస్థలో ఉన్న ఆలయాన్ని పెద్ది రమేష్ దంపతులు ఆధునిక హంగులతో కొత్త రూపం సంతరింపజేశారు. సుమారు రూ 2 లక్షల వ్యయంతో కళ్యాణ మండపం నిర్మించిన సందర్భంగా ఈ ఏడాది విజయ వాడలోని సొరంగం పైన కొండప్రాంత శ్రీ వల్లి సుబ్రహ్మణ్య స్వామి వార్ల దేవస్థానంలో బుధవారం శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణ మహోత్సవం కనులపండువగా జరిగింది. ఈ కళ్యాణ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ నిర్వహించారు. బుధవారం ఉదయం పెద్ది రమేష్ దంపతులు విరాళంతో నిర్మించిన కల్యాణ మండపంలో శాస్త్రోక్తంగా స్వామివారి కళ్యాణం జరిగింది. స్వామివారికి వస్త్రాలు సమర్పించి ప్రత్యేక హోమాలు పూజలు నిర్వహించగా ఈ పూజల్లో రమేష్ దంపతులు ప్రత్యేకంగా పాల్గొన్నారు. కళ్యాణానికి విచ్చేసిన ప్రతి భక్తుడికి ఉచితంగా అక్షింతలు, ప్రసాదం పంపిణీ చేశారు.

## చుక్కల భూములను రిలీజ్ చేయాలి

### -కలెక్టర్ బాలాజీ ని కోరిన వేదవ్యాస్



**పెడన,నవంబర్ 26 (వార్తాప్రభ) :** అపరిష్కృతంగా ఉన్న చుక్కల భూముల సమస్యను వెంటనే పరిష్కరించాలని శాసనసభ మాజీ సభాపతి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేద వ్యాస్ కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం నాడు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ని కలుసుకొని 22 ఎ భూముల సమస్య తీవ్రత గురించి వివరించారు. జిల్లాలో గత 50 సంవత్సరాలుగా ఈ సమస్యను రైతులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విభజన అనంతరం ఏర్పడిన కృష్ణాజిల్లాలోనే 18 వేల మంది రైతులు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారని కలెక్టర్ కు వివరించారు. ఇందుకు సంబంధించి దాదాపు 12 వేల ఎకరాల పాసుబుక్కులను కూడా రుద్దు చేయడం జరిగింది అన్నారు. దీంతో సంబంధిత భూములకు రిజిస్ట్రేషన్లు కూడా నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వ్యాస్ తెలిపారు. వెంటనే ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపాలని తాను కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మరోసారి మాట్లాడ తానని అన్నారు. అలాగే జిల్లాకు సంబంధించిన మరికొన్ని సమస్యలను కూడా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా పెడన నియోజకవర్గం లో రెండవ పంట సాగుకు అనుమతి ఇవ్వకపోవడం వల్ల రైతుల పడుతున్న ఆవేదనను కూడా కలెక్టర్ దృష్టిలో పెట్టారు.

## విద్యారంగంలో మణి మకుటం ఉత్తమ డైరెక్టర్ వెంకటరత్నం



**విస్సన్నపేట,నవంబర్ 26 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని నరసాపురం జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఉత్తమ డైరెక్టర్ అవార్డు సాధించిన బివి రత్నం కు హైస్కూల్ హెచ్ఎం శోభాలత మరియు సిబ్బంది ఘన సన్మానం నిర్వహించారు. విద్యారంగంలో సిఆర్ పి గా విధులు నిర్వహిస్తూ తనలో ఉన్న సుజనాత్మకతను వెలికి తీసి తాను నిర్మించిన తొలి చిత్రం వందేమాతరం రెయిన్బో చిల్డ్రన్స్ ఫిలిం ఫెస్టివల్ కు నామినేషన్ పొంది ఉత్తమ డైరెక్టర్ తో ఉత్తమ హీరో చిత్రం సాధించటం బివి రత్నం ప్రతిభకు నిదర్శనం అన్నారు. పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**విస్సన్నపేట,నవంబర్ 26 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల ప్రజా పరిషత్ (ఎంపీడీవో చిన్న రాట్నాలు) మండల రెవెన్యూ కార్యాలయం(ఎమ్మార్వో కే లక్ష్మీ కళ్యాణి ) లతోపాటు నాలుగు రోడ్ల కూడలిలో బహుజన దళిత ఐక్యవేదిక కార్యదర్శి కొండ రాజకుమార్ ల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూల దండలు వేసి నివాళులర్పించారు. మండల ప్రజా పరిషత్ నందు ఎంఈఓ సుధాకర్, ఏపీఎం జమలయ్య, నరేగా ఏపీవో రామారావు మండల ప్రజాపరిషత్ సిబ్బంది,రెవెన్యూ కార్యాలయంలో ఆర్ఐ సుజాత, వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది, అంబేద్కర్ సెంటర్ లో గొర్రెలాజర్,పిల్లి రాజేష్, ధనరాజు, పల్లెపాం లక్ష్మయ్య, ముంగా జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్ అంబేద్కర్ కు నివాళులర్పించిన చైర్ పర్సన్




**నందిగామ,నవంబర్ 26 (వార్తాప్రభ) :** భారత రాజ్యాంగ ప్రవేశిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక పురపాలక సంఘ కార్యాలయము నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి చైర్పర్సన్ మండల కృష్ణకుమారి కమిషనర్ లోవరాజు ఆధ్వర్యంలో సిబ్బంది పూలమాలలు ప్రతిజ్ఞ చేసి నివాళులు అర్పించారు.

## వైభవోపేతంగా రాజ్యాంగ దినోత్సవం



**కిర్లంపూడి,నవంబర్ 26 (వార్తాప్రభ) :** భారత దేశ ప్రజల జీవన విధానానికి అనుగుణంగా రాజ్యాంగాన్ని బిఆర్ అంబేద్కర్ రచించగా ఆ రాజ్యాంగాన్ని నవంబర్ 26న ఆమోదింపబడిన రాజ్యాంగ దినోత్సవం సుధీనాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పీఏసీ సభ్యుడు ముద్రగడ పద్మనాభం నివసిస్తున్న దళితపేటలోని అంబేద్కర్ విగ్రహానికి ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారతదేశ గమనానికి రచించిన భారత రాజ్యాంగం నవంబర్ 26న ఆమోదింపబడిన రోజు కావడం భారత ప్రజల పండగ రోజని ముద్రగడ గిరిబాబు డాక్టర్ బి ఆర్.అంబేద్కర్ ను స్మరించుకుంటూ అంబేద్కర్ దీవెనలు భారత ప్రజలను ఎప్పుడూ కాపాడతాయని అన్నారు. కాపుల వీధిలో ఉన్నటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ఎస్సీ పేటలో ఉన్నటువంటి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కాపులు దళితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా ప్రయోజనాలు కాపాడేది రాజ్యాంగం!!

**ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగం భారత రాజ్యాంగం**
**న్యాయం,స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తున్నది రాజ్యాంగం**
**రామగుండం ఎన్టీపిసి ఈడీ చందన్ కుమార్ సమంత**





పెద్దపల్లి/ ఎన్టిపిసి: నవంబర్ 26 (వార్తాప్రభ ప్రతినిధి)భారతదేశంలోని అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాలను కాపాడేది రాజ్యాంగమేనని, రాజ్యాంగాన్ని పరిరక్షించే ప్రతీ ఒక్కరు పాలకులు, అధికారులు పౌరులు దేశభక్తి కలిగిన వారేనని రామగుండం ఎన్టీపిసి ఈడీ చందన్ కుమార్ సమంత అన్నారు. బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్టీపీసీలోని కాకతీయ ఆడిటోరియంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళు లర్పించారు. ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా సచ్‌దేవా పాఠశాల విద్యార్థులు రాజ్యాంగ హక్కులు, విధుల సారాంశాన్ని అద్భుతంగా ప్రదర్శించారు.అనంతరం ఈడి చందన్ కుమార్ సమంత మాట్లాడుతూ....... ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగం భారత రాజ్యాంగం అని అన్నారు. న్యాయం,స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తున్నది రాజ్యాంగం అని తెలిపారు. ప్రతీ సంవత్సరం నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు బహుమతులను ముఖ్యఅతిథి సమంత అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# నాగారం వైన్స్ వివాదంపై హైకోర్టు ఆగ్రహం

**"నీకు ఒక న్యాయం నీ పిల్లలకు ఒక న్యాయం సమాజానికి ఒక న్యాయమా?" - జడ్జి వ్యాఖ్యలు**




కీసర, నాగారం, నవంబర్ 26:(వార్తా ప్రభ)నాగారం మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పాటైన వైన్షాప్‌తో పాటు పాత కనకదుర్గ వైన్స్ పై సాగుతున్న వివాదం బుధవారం హైకోర్టులో వేడెక్కింది. పరస్పరం ఒకరిపై ఒకరు కేసులు వేసుకునే దాకా వెళ్లిన ఈ వివాదంపై విచారణ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం చేశారు.తాజాగా అనుమతి పొందిన నూతన వైన్‌షాప్‌పై మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి కోర్టు ఆశ్రయించగా, పాత కనకదుర్గ వైన్స్ పై జీవన్ రెడ్డిలు వేరు పిటిషన్ దాఖలు చేశారు. రెండు పిటిషన్లను క్లబ్ చేసి కోర్టు విచారణ చేపట్టింది.వాదనలు విన్న అనంతరం న్యాయమూర్తి పిటిషనర్లపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "నీకు ఒక న్యాయం%ొ% నీ పిల్లలకు ఒక న్యాయం%ొ% వారి పిల్లలకు ఒక న్యాయము%ొ% సొసైటీకి మరో న్యాయమా? ఇలాంటి వ్యక్తిగత ప్రయోజనాల కోసం కోర్టులను వేదికగా ఉపయోగించుకోవద్దు" అని తేటతెల్లంగా హెచ్చరించారు. వ్యక్తిగత గొడవలు, వ్యాపార ప్రయోజనాలు, పోటీ ధోరణులు కోర్టు దృష్టిని మళ్లించవద్దని జడ్జి పలికారు.రెండు వైన్స్ షాపులకు సంబంధించి తక్షణమే వివరణ కోరుతూ కోర్టు నోటీసులు జారీ చేసింది. సంబంధిత ప్రభుత్వ శాఖలు, మున్సిపాలిటీ, ఎక్సైజ్ అధికారులను కూడా కోర్టు పిలుపునిచ్చింది. అన్ని పక్షాలు సమగ్ర నివేదికలు సమర్పించాలని ఆదేశించింది.వైన్స్ అనుమతులు మంజూరు ప్రక్రియలో అనైతిక ప్రయోజనాలు, అక్రమాలు ఉన్నాయా అన్న అంశంపై కూడా హైకోర్టు ప్రశ్నలు సంధించింది. తదుపరి విచారణ తేదీని కోర్టు త్వరలో ప్రకటించనున్నట్లు తెలిసింది.నాగారం లో వైన్సలపై జరుగుతున్న ఈ న్యాయపోరాటం స్థానికంగా పెద్ద చర్చనీయాంశంగా మారింది.

## జిఐ , ఎస్ ఏ హెచ్ ఐ ఏజెంట్లపై జీఎస్టీ భారాన్ని తొలగించాలంటూ జి ఐ ఏ ఎఫ్ ఐ డిమాండ్.

**వివరాలు వెల్లడించిన ఫెడరేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ రాహుల్ సుధాకర్.**



ఎల్బీనగర్/వార్తప్రభ (నవంబర్ 26):జనరల్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఇంటిగ్రేటెడ్ (జిఐఏఎఫ్ఐ) జి ఐ%డ% ఎస్ ఏ హెచ్ ఐ ఏజెంట్లపై పడుతున్న జిఎస్టి భారం తక్షణమే ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వాపై ఫెడరేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ రాపోలు సుధాకర్, చీఫ్ అడ్వైజర్ శ్రీనివాస చారి సోమాజిగూడ లో జరిగిన ప్రెస్ మీట్ లో మాట్లాడి, డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఏజెంట్ల కమిషన్లపై 18% జిఎస్టి విధించడం వల్ల వేలాది మంది ఏజెంట్లు ఆర్థికంగా నష్టపోతున్నారని ఫెడరేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ తీవ్రంగా విమర్శించారు.ఫెడరేషన్ ప్రతినిధులు పేర్కొన్నట్లు, కంపెనీలు ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ పేరుతో జీఎస్టీని తిరిగి పొందుతున్నప్పటికీ, అదే పన్నును ఏజెంట్ల కమిషన్ నుంచి కట్ చేయడం ఇడ్డెన్ టాక్స్ లాంటిదని ఆరోపించారు. ఆరోగ్య బీమా వంటి ప్రజా ప్రయోజన సేవలపై పన్ను వేయడం ప్రజలకు భారమవుతోందని, హెల్త్ ఇన్సూరెన్స్ పై జీఎస్టీ ను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు.2047 నాటికి అందరికీ బీమా లక్ష్యం సాధ్యంకావాలంటే బీమా ఏజెంట్లను బలోపేతం చేయాలని, జీఎస్టీ భారంతో ఏజెంట్లు కుంగిపోతే బీమా రంగం అభివృద్ధి మందగిస్తుందని ఫెడరేషన్ హెచ్చరించింది. ఐ ఆర్ డి ఏ ఐ తీసుకుంటున్న కొన్ని తాజా నిర్ణయాలు కూడా ఏజెంట్లకు, వినియోగదారులకు అనుకూలంగా లేవని వారు అభిప్రాయపడ్డారు.ఏజెంట్ల కమిషన్లపై జీఎస్టీ రద్దు చేసి, బీమా రంగంలో పారదర్శకతను తీసుకురావాలని జి ఐ ఏ ఎఫ్ ఐ డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జనరల్ సెక్రెటరీ శాస్త్రి, ట్రెజరర్ అనురాధ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

# దేశ సమైక్యతకు రాజ్యాంగం కీలకం!!

**● ప్రజాస్వామ్యానికి మూల స్తంభం ● ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం మనదే ● అంబేద్కర్ సంఘం నాయకులు వడ్డేపల్లి సురేష్**



పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 26 (వార్తాప్రభ ప్రతినిధి) దేశ సమైక్యతకు రాజ్యాంగం కీలకం అని రామగుండం అంబేద్కర్ సంఘం నాయకులు వడ్డేపల్లి సురేష్ అన్నారు. ఈ మేరకు బుధవారం రామగుండం అంబేద్కర్ చౌక్ వద్ద 76వ రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి రాజ్యాంగ నిర్మాతలకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు వడ్డేపల్లి సురేష్ మాట్లాడుతూ......భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను స్మరించుకుంటూ, పౌరులందరూ రాజ్యాంగంలోని ప్రాథమిక సూత్రాలను, హక్కులు, విధులను అర్థం చేసుకోవాల్సిన ఆవశ్యకతను నాయకులు తెలిపారు. భారత ప్రజాస్వామ్య మూలస్తంభమైన రాజ్యాంగ స్ఫూర్తిని, దాని మౌలిక విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత దేశంలోని యువతపై ఉందని పలువురు ఈ సందర్భంగా అన్నారు. దేశ సమైక్యతకు, సమగ్రతకు రాజ్యాంగం ఎంత కీలకమని ఆయన వివరించారు. ఈ వేడుకలలో శ్రీకాంత్, శ్రీనివాస్, సంతోష్, గంగ ప్రసాద్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో 800 మె.వా. థర్మల్ ప్లాంట్!!

**● కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన హర్షనీయం ● స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి ● ప్రభావిత ప్రాంతాలకు అధిక మొత్తంలో సిఎస్సార్ నిధులు కేటాయించాలి ● మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదిశగా కృషి చేయాలి ● మాజీ కార్పోరేటర్ కన్నూరి సతీష్ కుమార్**



పెద్దపల్లి/ రామగుండం: నవంబర్ 26 (వార్తాప్రభ ప్రతినిధి)రామగుండంలో 800 మె.వా. థర్మల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన హర్షనీయం అని రామగుండం నగరపాలక సంస్థ మాజీ కార్పోరేటర్ కన్నూరి సతీష్ కుమార్ అన్నారు. ఈ మేరకు బుధవారం.... ప్రభుత్వ కేబినెట్ నిర్ణయాలను స్వాగతిస్తూ పత్రికా ప్రకటనలో ఏర్పాటుకు కృషి చేసిన మంత్రి శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ తన డిమాండ్లను సైతం వినిపించారు. స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి అని ప్రభావిత ప్రాంతాలకు అధిక మొత్తంలో సిఎస్సార్ నిధులు కేటాయించాలి అని కోరారు.

# ప్రజల ప్రయోజనాలు కాపాడేది రాజ్యాంగం!!

**● బలహీన వర్గాలకు రక్షణ కల్పించేలా రాజ్యాంగం ● డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిరస్మరణీయుడు, ప్రపంచ మేధావి ● ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ● సింగరేణి ఆర్జీవన్ ఎస్ఓటు జిఎం చంద్రశేఖర్**



పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 26 (వార్తాప్రభ ప్రతినిధి) భారతదేశంలోని అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాలను కాపాడేది రాజ్యాంగమేనని, రాజ్యాంగాన్ని పరిరక్షించే ప్రతీ ఒక్కరు పాలకులు, అధికారులు, పౌరులు దేశభక్తి కలిగిన వారేనని సింగరేణి ఆర్జీవన్ ఎస్ఓటు జిఎం చంద్రశేఖర్ అన్నారు. బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిఎం కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఓటు జిఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ..... కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని అన్నారు. రాజ్యాంగ విలువలను, ప్రతిష్ఠతను ప్రతి ఒక్కరూ గుర్తుకు తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు రవీందర్ రెడ్డి, రాజు, శ్రావణ్ కుమార్, ధనలక్ష్మీ భాయ్, మోహన్ రావు, సుల్తాన్, సురేష్, వేణు, హనుమంతరావు, సాంబశివరావు, వీరారెడ్డి, శ్రీనివాస్, అక్బర్, అలీ తదితరులు పాల్గొన్నారు.

# దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి -ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




కుత్బుల్లాపూర్, నవంబర్ 26, (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండిమైసమ్మ లోని తెలంగాణ భవన్ లో ఈనెల 29వ తేదీన నిర్వహించనున్న దీక్షా దివాస్ కార్యక్రమ విజయవంతంపై జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీ పూర్ రాజు అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తో పాటుగా మాజీ మంత్రి. ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రావు, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, మర్రి రాజశేఖర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరై దీక్షా దివాస్ కార్యక్రమ నిర్వహణపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న వివక్షత తొలగాలంటే కేవలం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే మార్గమని గుర్తించి తెలంగాణ రాష్ట్ర సాధనకై బిఆర్ఎస్ అధినేత, పెద్దలు కేసీఆర్ ఆమరణ నిరాహారదీక్ష చేపట్టిన 29, నవంబర్ 2009 రోజు "దీక్షా దివాస్" అని అన్నారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న "దీక్షా దివాస్" ప్రాముఖ్యతను నాయకులు, కార్యకర్తలు నేటి తరానికి తెలియజేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనేది ఎవరి బిక్షో కాదని, అమరవీరుల త్యాగం, కేసీఆర్ గారి మొక్కవోని దీక్షతోనే తెలంగాణ రాష్ట్ర స్వప్నం సాకారమైందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మరియు జీహెచ్ఎంసీకి చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా నాయకురాలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భరతజాతి గమన విధాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్!!

**● స్వేచ్ఛ, సమానత్వాన్ని నిలబెట్టిన మహానుభావుడు ● రాజకీయ దురంధరుడు, గొప్ప న్యాయవాది, ప్రజాస్వామ్యవాది, లౌకికవాది, మానవతావాది ● గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా**




పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 26 (వార్తాప్రభ ప్రతినిధి) భరతజాతి గమన విధాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా కొనియాడారు. ఈ మేరకు బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 76వ భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ కిషన్ మాట్లాడుతూ......డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవిత విశేషాలు చక్కగా వివరించారు. దేశభక్తి అంటే కులమతాలకు అతీతంగా భారతీయ పౌరులందరిని సోదరులుగా ప్రేమించడం భారతదేశ రాజ్యాంగాన్ని గౌరవించడం దానిని కచ్చితంగా అమలు చేయడం దేశభక్తి అని అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగ భారతదేశ రాజ్యాంగాన్ని తీర్చిదిద్ది, ఆ రాజ్యాంగాన్ని స్వేచ్ఛ, సమానత్వము, న్యాయము, లౌకికవాదము, గణతంత్రము, స్వామివాదం, అనే పునాదుల పైన నిలబెట్టినటువంటి మహానుభావుడు అని కీర్తించారు. దేశమంటే మట్టి కాదు దేశమంటే మనుషులు వట్టి మాటలు కట్టిపెట్టి గట్టిమేలు ఒకటి తలపెట్టవోయ్. మతములన్నీ మాసిపోవును జ్ఞానం ఒకటే నిలిచి ఉండును అన్న గురజాడ వారి మాటలకు స్ఫూర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర అని అధ్యాపకులు వివరించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధునిక భారతజాతి పిత అని ప్రపంచ మేధావి, గొప్ప రాజకీయ దురంధరుడు, గొప్ప న్యాయవాది, ప్రజాస్వామ్యవాది, లౌకికవాది మానవతావాది అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హనుమంతరావు, లెక్చరర్లు డాక్టర్ జి సుబ్బారావు, తిరుపతి, డాక్టర్ జి శారద, సవిత, ఆంజనేయులు, నరేష్, అజయ్ కుమార్, సురేష్, కిరణ్, శ్రీనివాస్, శ్రీలత, జలజ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కాలనీలలోని సమస్యలను తక్షణమే పరిష్కరించండి

**"పాదయాత్ర"లో అధికారులను ఆదేశించిన కార్పొరేటర్ అమీద్ పటేల్**



శేరిలింగంపల్లి,నవంబర్ 26 (వార్తాప్రభ):కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ ఏ బ్లాకులోని డంపింగ్ ప్రాంతంలో బుధవారం స్థానిక నాయకులు,అధికారులతో కలసి కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ పాదయాత్ర చేశారు.ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న పలు సమస్యలు గూర్చి స్థానికులను అడిగి తెలుసుకున్నారు.కొన్ని వీధులలో పెండింగ్ లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి కావాల్సిన చర్యలు తీసుకోని త్వరితగతిన పనులు పూర్తి చెయ్యాలని సంబంధిత జలమండలి అధికారి సందీప్ ని ఆదేశించటం జరిగింది.కొన్ని చోట్ల మంచినీటి సప్లై తక్కువగా రావటం వంటి పిర్యాదులు గుర్తించి,వాటర్ సప్లై లైన్లను క్లియర్ చేయించి,వీలైనంత వరకు నీటి కొరత రాకుండా చూడాలని అధికారులు కోరటం జరిగింది.వాటర్ సప్లై చేసే క్రింది స్థాయిలో పని చేస్తున్న కొందమంది సిబ్బంది పై వస్తున్న పిర్యాదులు పట్ల అప్రమత్తతో ఉంటూ,వారికీ సరైన అవగాహన,శిక్షణ ఇవ్వాలని అధికారులకు సూచించారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## జగద్గిరిగుట్టలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవం





జగద్గిరిగుట్ట, నవంబర్ 26, (వార్తాప్రభ) : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లబ్ధిదారులు 126 డివిజన్ జగద్గిరిగుట్ట వాసులు ఏర్పాటు చేసుకున్న క్యాంటీన్ ను ప్రారంభించిన గాజులరామారం సర్కిల్ కమీషనర్ మల్ల రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గాలికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ .... లబ్ధిదారునికి శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళలు తమ సొంత వ్యాపారాలను ప్రారంభించి, ఆర్థికంగా స్వతంత్రంగా మారేలా ప్రోత్సహించడం ఈ పథకం ముఖ్య లక్ష్యంగా, మహిళల సాధికారత, ఆర్థికాభివృద్ధికి తోడ్పడటం, స్వయం సహాయక బృందాలను ప్రోత్సహించడం, మహిళా సాధికారత కోసం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక పథకాల్లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ఒకటి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సోమన్నా గారి శ్రీధర్ రెడ్డి, గణేష్, రవీందర్, శ్రీనివాస్ చారి , కయ్యుమ్, రాజు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్ట మహోత్సవం



నిజాంపేట్, నవంబర్ 26, (వార్తాప్రభ) : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12 వ డివిజన్, బాలాజీ హిల్స్ కాలనీ, ఇందిరమ్మ ఫేజ్ 2 లోని శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో జరగబోయే శ్రీ లలిత త్రిపుర సుందరీ సమేత మహా మృత్యుంజయేశ్వర (మరకత లింగం) సహిత నందీశ్వర, సుబ్రహ్మణ్యస్వామి, ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్ఠా మహోత్సవానికి బుధవారం మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, నర్సారెడ్డి వీరారెడ్డి, ఆలయ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, సుదర్శన్ రెడ్డి, జూలకంటి లక్ష్మారెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మీ ప్రతి సమస్యకు నా వంతు పరిష్కారంకు ప్రయత్నిస్తా

**శాసనసభ్యులు గాంధీ భరోసా**



శేరిలింగంపల్లి,నవంబర్ 26 (వార్తాప్రభ):గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గచ్చిబౌలి స్టేడియంలో బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ శేరిలింగంపల్లి మండలం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్– 2025 కార్యక్రమంను ఎంఈఓ వెంకటయ్య తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ శేరిలింగంపల్లి మండలం వారి ఆధ్వర్యంలో క్రీడా మహోత్సవం (స్పోర్ట్స్ మీట్) నిర్వహించడం చాలా అభినందించదగ్గ విషయం అని,,టగ్ ఆఫ్ వార్,త్రో బాల్,ఖో,ఖో,క్రికెట్ మరియు రన్నింగ్ వంటి ఆటలు నిర్వహించడం జరుగుతుంది. పిల్లలు చదువలతో పాటు,ఆటలు చాలా కీలకం అని,పిల్లలలో దాగిన సృజనాత్మకత ను బయటకి వెలుగు దీయడానికి ఎంతగానో తొడపడుతుంది అని,పిల్లలకు చదువు తో పాటు క్రీడలు ఎంతగానో ముఖ్యం అని,క్రీడల తో శారీరక శ్రమ తో పాటు మానసిక ఉల్లాసం కలుగును అని,పిల్లలు చదువుల తో పాటు క్రీడలకు సమ ప్రాధాన్యం ఇవ్వాలని అప్పుడే మంచి భావి పౌరులుగా దేశానికి సేవలు అందిస్తారు అని,తల్లిదండ్రులకు,దేశానికి మంచి సేవలు అందించాలని,విద్య అభివృద్ధి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుంది అని పిఏసి చైర్మన్ గాంధీ పేర్కొన్నారు.అదేవిధంగా నా దృష్టికి వచ్చిన మీ ప్రతి సమస్య పరిష్కారానికి నా వంతు శాయశక్తులా కృషి చేస్తానని,తన వంతు కృషి చేస్తానని,నా సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ మరియు ఉపాధ్యాయులు,విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## లాలూ ఫ్యామిలీకి తొలి షాక్ ఇచ్చిన నితీష్

ఐదవసారి బీహార్ సీఎం అయిన నితీష్ కుమార్ గతానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారా అన్నదే చర్చగా ఉంది. ఆయన కొత్తగా సీఎం అయితే కాలేదు. 2005 నుంచి ఆ పీఠం మీద ఉన్నారు. కానీ ఈసారి మాత్రం నితీష్ కుమార్ లోని మరో కోణాన్ని స్వయగా లాలూ ఫ్యామిలీ చూస్తోంది. తాజాగా నితీష్ సర్కార్ తీసుకున్న ఒక కీలక నిర్ణయం తో లాలూ ఫ్యామిలీ తీవ్ర షాక్ కి గురి అయింది బీహార్ మాజీ సీఎం, శాసనమండలిలో విపక్ష నాయకురాలు అయిన రబ్రీదేవిని అధికార నివాసం ఖాళీ చేయాలని ప్రభుత్వం నోటీసులు ఇష్యూ చేసింది. ఆమెకు ప్రస్తుతం మండలిలో విపక్ష నేత హోదా మాత్రమే ఉంది కాబట్టి ఆ హోదాకు సరిపడా ఒక భవనాన్ని ప్రభుత్వం చూపించింది. లాలూ మొదట సీఎం తరువాత రబ్రీదేవి 2005 దాకా సీఎం అలా ఆ కుటుంబం బీహార్ రాజధాని పాట్నాలోని 10 సర్క్యులర్ రోడ్‌లోని అధికారిక బంగ్లాలోనే నివాసం ఉంటోంది. ఏకంగా రెండు దశాబ్దాలుగా అక్కడే ఉంటున్నారు. అక్కడే ఆర్జేడీ రాజకీయ కార్యకలాపాలు అదే విధంగా లాలూ మొత్తం సంతానం కూడా కలసి నివసిస్తోంది. ప్రస్తుతం చూస్తే లాలూ రబ్రీదేవి, తేజస్వి యాదవ్ కుటుంబం అక్కడ ఉంటోంది. అయితే ఈ భవనాన్ని ఖాళీ చేయాలంటూ భవన నిర్మాణ శాఖ మాజీ సీఎం రబ్రీదేవికి తాజాగా నోటీసులు జారీ చేయడం రాజకీయ రచ్చకు దారి తీస్తోంది ఇదిలా ఉంటే శాసన మండలిలో ప్రతిపక్ష నాయరాలి హోదాకు సరిపడే మరో భవనాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది ఆ భవనాన్ని రబ్రీదేవికి సెంట్రల్ పూల్ బంగ్లాల కింద హార్డింగ్ రోడ్‌లోని ఇల్లు నంబర్ 39గా కేటాయించింది. దాంతో సువిశాలమైన 10 సర్క్యులర్ రోడ్‌లోని అధికారిక బంగ్లాని లాలూ ఫ్యామిలీ ఖాళీ చేయాల్సిన పరిస్థితి అనివార్యంగా ఏర్పడింది. ఆర్జేడీ అంటే అక్కడే అని లాలూ ఫ్యామిలీ కూడా అక్కడే అని దశాబ్దాలుగా ఆ పార్టీ క్యాడర్ నాయకులు అందరికీ తెలుసు. పైగా అన్ని విధాలుగా సౌకర్యవంతంగా ఉన్న చోట నుంచి ఉన్నపళంగా ఖాళీ చేయమని కోరడమేంటి అని ఆర్జేడీ నేతలు మండిపడుతున్నారు. %ూశ్రీంశీ =ఝుం% - పల్లె పండుగ 2.0 స్టార్ట్ చేసిన పవన్.. 15 ఏళ్ల పాలనపై ఆసక్తికర వ్యాఖ్యలు గతంలో లేనిది : అయితే గతంలోనూ ఆమె మాజీ సీఎం గానే ఉన్నారు. నితీష్ సీఎం గా ఉన్నారు. మరి ఆనాడు 10 సర్క్యులర్ రోడ్‌లోని అధికారిక బంగ్లా విపక్ష నేత హోదా కోసం కాదని ఎందుకు గుర్తించలేకపోయారు అని అంటున్నారు. ఇపుడు మరో చోటుకు వెళ్ళమని చెప్పడం వెనక రాజకీయ ఉద్దేశ్యాలే ఉన్నాయని అంటున్నారు. ఇక ఆర్జేడీ నేతలు అయితే లాలూ ఫ్యామిలీని ఇబ్బంది పెడుతున్నారని కానీ ప్రజల హృదయాలలో ఆయన ప్లేస్ ని ఏవరూ ఖాళీ చేయించలేరని అంటున్నారు. కానీ రూల్స్ ప్రకారం చూస్తే అంత పెద్ద బంగ్లా సీఎంలకే కేటాయిస్తారు అని అంటున్నారు. కానీ ఇన్నాళ్ళూ ఊరుకుని ఇపుడే ఇలా చేయడం వెనక నితీష్ కంటే ప్రభుత్వంలో బీజేపీ పాత్ర ఎక్కువ ఉందని అర్థం అవుతోందని అంటున్నారు. మొత్తానికి నితీష్ కుమార్ కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక తొలి షాక్ ఇలా లాలూ ఫ్యామిలీకి తగిలింది. ముందు ముందు ఎన్ని ఉన్నాయో అని అంటున్నారు.

## భారత రాజ్యాంగ దినోత్సవం లో ఉప్పాల రాము



**పెడన నవంబరు 26 :(వార్తా ప్రభ ప్రతినిధి):**రాజ్యాంగ దినోత్సవం సందర్భంగాడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి వైసిపి ఇంచార్జ ఉప్పాల రాము పెడన పట్టణం లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు 76వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలలో పాల్గొని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పెడన నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఉప్పాల రాము ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## సూక్తి రత్నావళి




వీడుము చులకన భావము
కల్గియుంటే కడు హేయము
సమానం ఈ సృష్టిలో
భగవంతుని సృష్టిలో
చూపకూడదు భేదము
కల్గించకూడదు ఖేదము
అందరూ సమానమే
దైవానికిది ఇష్టము
ఎరుపే అందరి రుధిరము

పీల్చేది ఒకటే వాయువు
అంతరాలు వద్దు వద్దు
మానవత్వం ముద్దు ముద్దు
మట్టిలోనే పెరిగేది
మట్టిలోనే కలిసేది
ఎందుకంత ఆరాటము
దేనికీ పోరాటము

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు, 9966414580

## పెద్ది రమేష్ దంపతులు చేతులు మీదుగా వైభవంగా సుబ్రహ్మణ్య షష్ఠి సొరంగంపై కొండ ప్రాంతానికి బారులు తీరిన భక్తులు





**విజయవాడ పశ్చిమ నవంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ మీనాక్షి కన్స్ట్రక్షన్స్ అధినేత పెద్ది రమేష్ దంపతులు చేతులు మీదుగా చిట్టినగర్ సొరంగం పై కొండప్రాంతంలో "సుబ్రహ్మణ్య షష్ఠి" బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. మార్గశిర మాసంలో వచ్చే శుక్ల పక్ష షష్ఠి రోజున జరుపుకునే పండుగ. ఈ రోజును "స్కంద షష్ఠి" అని కూడా అంటారు. అందుకే హైన్దవులు సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ఆరాధిస్తారు. ఈ రోజు శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం వైభవంగా నిర్వహణ జరిగింది. జీర్ణావస్థలో ఉన్న ఆలయాన్ని పెద్ది రమేష్ దంపతులు ఆధునిక హంగులతో కొత్త రూపం సంతరింపజేశారు. సుమారు రూ 2 లక్షల వ్యయంతో కళ్యాణ మండపం నిర్మించిన సందర్భంగా ఈ ఏడాది విజయవాడలోని సొరంగం పైన కొండప్రాంత శ్రీ వల్లి సుబ్రహ్మణ్య స్వామి వార్ల దేవస్థానంలో బుధవారం శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణ మహోత్సవం కనులపండువగా జరిగింది. ఈ కళ్యాణ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ నిర్వహించారు. బుధవారం ఉదయం పెద్ది రమేష్ దంపతులు విరాళంతో నిర్మించిన కల్యాణ మండపంలో శాస్త్రోక్తంగా స్వామివారి కళ్యాణం జరిగింది. స్వామివారికి వస్త్రాలు సమర్పించి ప్రత్యేక హోమాలు పూజలు నిర్వహించగా ఈ పూజల్లో రమేష్ దంపతులు ప్రత్యేకంగా పాల్గొన్నారు. కళ్యాణానికి విచ్చేసిన ప్రతి భక్తుడికి ఉచితంగా అక్షింతలు, ప్రసాదం పంపిణీ చేశారు.

## దేశం దశ దిశ మార్చ కలిగిన ఏకైక పార్టీ ఆమ్ ఆద్మీ పార్టీ"యే

**"ఆప్ "ఆవిర్భావ దినోత్సవ సభలో డాక్టర్ టి .సేవకుమార్**



**విజయవాడ పశ్చిమ నవంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రస్తుత రాజకీయ పరిస్థితుల దృష్ట్యా మన దేశం దశ దిశ మార్చగలిగిన ఏకైక పార్టీ -ఆమ్ ఆద్మీ పార్టీయేనని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ టి.సేవ కుమార్ అన్నారు.నవంబర్ 26వ తేదీ ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 2/1 బ్రాడీపేటలోగల ఎస్ హెచ్ ఓ భవనంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో డాక్టర్ టి .సేవ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క దేశ పౌరుడు దేశంలోని పరిపాలన వ్యవస్థమంచి -చెడులపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. సువిశాల ప్రజాస్వామ్య దేశంగా చెప్పబడుతున్న మన దేశంలో ప్రజాస్వామ్య యుత పరిపాలన ఏమాత్రం జరుగుతుందో ఆలోచించాలన్నారు. దేశంలో అతి ధనవంతులు మరింత ధనవంతులుగా మారిపోతుంటే... మధ్యతరగతి ప్రజలు పేదలుగా మారిపోతున్నారని పేదలు, ధనికుల మధ్య ఎంతో అఘాతం ఏర్పడుతుందని, ఈ మార్పు రాబోయే రోజుల్లో ఎంతో ప్రమాదకరంగా మారుతుందన్నారు. దేశ సంపదలో అంత వ్యత్యాసం హింసాత్మక నేరాలకు, దేశంలో అస్థిరతకు దారితీస్తాయని, మన చుట్టూ ఉన్న ప్రక్కదేశాలలో జరిగింది అదే అన్నారు. ప్రస్తుతం మన రాజకీయ వ్యవస్థను ప్రక్షాళన చేసుకోవాల్సిన అవసరం అత్యవసరమై ఉన్నదన్నారు. అందులో భాగంగానే 2012లో ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భవించిందని, విజ్ఞులైన ఢిల్లీ ప్రజల సహకారంతో అతి తక్కువ కాలంలోనే ఢిల్లీలో అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రజా పాలన అంటే ఏమిటో చూపించింది అన్నారు. ప్రస్తుతం పంజాబ్ రాష్ట్రంలో అధికారంలో ఉందన్నారు. అంతేగాక గుజరాత్ లో ఐదుగురు ఎమ్మెల్యేలను, గోవాలో ఇద్దరు ఎమ్మెల్యేలను, జమ్మూ అండ్ కాశ్మీర్ లో ఒక ఎమ్మెల్యేను, పార్లమెంటులో 11 మంది ఎంపీలను కలిగి ఉందన్నారు. అంతేగాక అతి కొద్ది కాలంలోనే "గుర్తింపు పొందిన జాతీయ పార్టీ"గా ఆమ్ ఆద్మీ పార్టీ అర్హత పొందింది అన్నారు. ప్రస్తుతం మన దేశానికి ,రాష్ట్రానికి ఆమ్ ఆద్మీ పార్టీయే ఆశాజ్యోతి అని, ఆ జ్యోతిలో మరన్ని వెలుగు కిరణాలు నింపడానికి ప్రతి ఒక్క దేశ పౌరుడు కలిసి రావాలని డాక్టర్ సేవ కుమార్ పిలుపునిచ్చారు. దేశ ,రాష్ట్రాల వేగఅభివృద్ధి, అవనీతి రహిత పాలన తమ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందన్నారు. అధికారపార్టీలు "ఆప్ నేతలను" ఎన్ని తప్పుడు కేసులలో ఇరికించిన ... చివరకుకడిగిన ముత్యంలా బయటకు వచ్చారన్నారు. దేశప్రజల వాస్తవాలను తెలుసుకుంటున్నారని, నిజాయితీపరులు ఎవరో గుర్తిస్తున్నారని , ప్రజలను ఎంతోకాలం మభ్యపెట్టి అధికారం సాధించలేరన్నారు. గ్రామంలోని వార్డు స్థాయి నుండి పార్లమెంటు దాకా దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఏ ఎన్నికల వచ్చినా ఆమ్ ఆద్మీ పార్టీ తప్పక పోటీ చేస్తుందన్నారు. ప్రజలకు సేవ చేయాలన్న దృక్పథం గల వారికి, నిజాయితీపరులకు ఆమ్ ఆద్మీ పార్టీ ఎప్పుడు ఆహ్వానం పలుకుతుందన్నారు. యువత ఎక్కువగా రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఆప్ తరపున పోటీ చేయాలనుకునే నిజాయితీపరులైన వారు తమ కార్యాలయంలో సంప్రదించవచ్చునన్నారు. సభలో పాల్గొన్న సామాజిక సేవకులు వి. సదాశివరావు మాట్లాడుతూ దేశంలో ప్రత్యామ్నాయ రాజకీయ వ్యవస్థ నిర్మాణం కై ప్రజలు ఆలోచించాలన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ వంటి ప్రజాసేవే లక్ష్యంగా వచ్చిన పార్టీలను అక్కున చేర్చుకోవలసిన అవసరం నేడు ఎంతో ఉందన్నారు. ఆప్ సీనియర్ నాయకులు కందిమళ్ల శివప్రసాద్ మాట్లాడుతూ ఢిల్లీ, పంజాబ్ లలో పరిపాలన చూసిన ప్రజల ఆప్ ను ఆదరించాలన్నారు. ఆప్ తాడికొండ నియోజకవర్గ కన్వీనర్ ఆర్. నరసింహారావు మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు ఆప్ సిద్ధంగా ఉందన్నారు. సభలో ఉగ్గం సాంబశివరావు, రమణబాబు, శ్రీనివాసరెడ్డి, పి. నిర్మలరాణి, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు .

## కాపునాడు స్వర్ణోత్సవ సభను జయప్రదం చేయండి

**కాపు సామాజిక వర్గానికి ఆకుల శ్రీనివాస్ పిలుపు**



**విజయవాడ పశ్చిమ నవంబర్ 26: (వార్తా ప్రభ ప్రతినిధి)**కాపు సామాజిక వర్గంలో చైతన్య దీప్తిని రగిలిస్తున్న కాపునాడు స్వర్ణోత్సవ సభను జయప్రదం చేయాలని కాపు సామాజిక వర్గీయులకు కాపునాడు నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ పిలుపునిచ్చారు. నవంబరు 30వ తేదీ విజయవాడలో జరుగు కాపునాడు స్వర్ణోత్సవం సందర్భంగా గాంధీనగర్ లోని జింఖానా క్లబ్ వద్ద ఉన్న కందుకూరి కల్యాణ మండపంలో బుధవారం సన్నాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కమిటీ కి అధ్యక్షత వహించిన కాపు సామాజిక వర్గ సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ కాపునాడు స్వర్ణోత్సవం మహాసభ ను సంఘటితంగా జయప్రదం చేయడానికి చేయవలసిన ప్రణాళికలు గురించి వివరించారు. కాపునాడు ఆధ్యులు, కులబ్రహ్మ స్వర్గీయ మిరియాల వెంకట్రావును స్మరిస్తూ కుల ఆశాజ్యోతి, బడుగు బలహీన వర్గాల అశాదీపం స్వర్గీయ వంగవీటి మోహన రంగా ఆశీస్సులతో మహాసభను సమిష్టి గా జయప్రదం చేయవలసినదిగా కమిటీ సభ్యులను కోరారు. కాపు సామాజిక వర్గం అంతా సమిష్టిగా తమ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కృష్ణా జిల్లాకు స్వర్గీయ వంగవీటి మోహన రంగా పేరు పెట్టాలన్న అభిప్రాయం కాపు సామాజిక వర్గంలో స్పష్టంగా ఉందని , ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. కాపునాడు జాతీయ అధ్యక్షుడు గాళ్ళ సుబ్రమణ్యం మాట్లాడుతూ ముఖ్యంగా కులం ఐక్యతగా ముందుకు వెళ్ళాలని, దాని వలన జరిగే లాభాలు గురించి వివరించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాకుండా మన కులసమస్యలు పరిష్కారం కోసం కాపునాడు కృషి చేస్తుందని తెలుపుతూ 30 వ తేదీ జరుగు సమావేశంలో చేయవలసిన కార్యక్రమాలు గురించి వివరిస్తు కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయవాడ అర్బన్ కాపునాడు కమిటీ అధ్యక్షులు పరుచూరి కరుణాకర్, మాచవరం లోని దాసాంజనేయ దేవాలయ ధర్మకర్త సోడిశెట్టి కృష్ణప్రసాద్, మా అర్ట్ బాబి, రాయలసేన ఈశ్వర్, కొప్పుల వెంకట్, పసుపులేటి శ్రీధర్, పంచకర్ల రాంబాబు, చలమలశెట్టి శ్రీనివాస్, బశెట్టి ప్రసాద్, వడ్డి సామ్రాజ్యం, పూల ధనలక్ష్మి, పుప్పాల భానుకుమారి,యర్రం శెట్టి ఆంజిబాబు, బొమ్మదేవర రత్నకుమారి,రెడ్డిపల్లి సురేష్,మెండు చక్రధర్ తదితర కాపు నాయకులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ లో రాజ్యాంగ పీఠిక సామూహిక పఠనం






**విజయవాడ పశ్చిమ నవంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనంలోని మీటింగ్ హాల్ నందు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కార్పొరేషన్ లో రాజ్యాంగ పీఠిక సామూహిక పఠనం నిర్వహించారు. రాజ్యాంగ ప్రవేశికను అందరూ సామూహికంగా చదివారు.ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటామని, 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించారని, 2015 లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 125 జయంతి సందర్భంగా నవంబర్ 26 ను రాజ్యాంగ దినోత్సవం గా పాటించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అప్పటినుండి ప్రతి సంవత్సరం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ భారత రాజ్యాంగం, భారతీయులందరూ తెలుసుకోవాల్సిన ముఖ్యమైన పుస్తకమని , రాజ్యాంగం ద్వారా భారతీయులకు కల్పించిన హక్కులు, విధులను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగ పీఠిక చదవటమే కాకుండా దాని ప్రాముఖ్యత తెలుసుకోవడం ముఖ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఏ.రవీంద్రరావు, డాక్టర్ డి. చంద్రశేఖర్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి.సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ ) జి. సృజన, సిబ్బంది పాల్గొన్నారు.

## 29న కేబిఎన్ లో యుజిసి జాతీయ సదస్సు.




**విజయవాడ పశ్చిమ, నవంబరు 26:(వార్తా ప్రభ ప్రతినిధి)**యుజిసి సహకారంతో తమ కళాశాల ఉమెన్ స్టడీస్ సెంటర్ ఆధ్వర్యాన 29వ తేదీ శనివారం తమ కళాశాలలో ఒక రోజు నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు కెబిఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ టి.శ్రీనివాసు చెప్పారు. బుధవారం కళాశాల కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కార్యక్రమ గోడపత్రికలను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ 'ఎక్స్ ప్లోరింగ్ జండర్ ఐడెంటిటీ అండ్ సోషల్ చేంజ్ త్రూ ఉమెన్ స్టడీస్' అనే అంశం పై సదస్సు జరుగుతుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ జి ఎస్ టి అడిషినల్ కమీషనర్ ఎన్. సౌమ్య ముఖ్యఅతిథిగా పాల్గొంటారని చెప్పారు. కృష్ణా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.ఉష కీలకోపన్యాసం చేస్తారని, పాండిచ్చేరి యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆశిత, నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి ప్రొఫెసర్ సరస్వతి రాజు అయ్యర్, ఇమిస్ ఫార్మాస్యూటికల్స్ ఎండి వి.నాగలక్ష్మి వక్తలుగా పాల్గొంటారన్నారు. సదస్సు కోసం సమర్పించిన పత్రాల సంకలనాన్ని ప్రారంభ సభలో ఆవిష్కరించనున్నట్లు చెప్పారు. హిందూ హై స్కూల్స్ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టైపు పరీక్షలు రెండు రోజులు నిర్వహించాలి

**విజయవాడ కమర్షియల్ ఇన్స్టిట్యూట్స్ అసోసియేషన్ సెక్రెటరీ దాకినేడి కృష్ణబాబు**



**విజయవాడ పశ్చిమ నవంబర్ 26: (వార్తా ప్రభ ప్రతినిధి)**టైప్ పరీక్షలు రెండు రోజులు నిర్వహించాలని, ఒకరోజు నిర్వహించడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని విజయవాడ కమర్షియల్ ఇన్స్టిట్యూట్స్ అసోసియేషన్ సెక్రెటరీ దాకినేడి కృష్ణ బాబు ఇంటర్ బోర్డు ని కోరారు. ఈ మేరకు బోర్డుకు వినతి పత్రం ను విజయవాడ కమర్షియల్ ఇన్స్టిట్యూట్స్ అసోసియేషన్ సెక్రెటరీ కృష్ణ బాబు పంపించారు. ఈ సందర్భంగా కృష్ణ బాబు మీడియాతో మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ప్రతి 6 నెలలకు పరీక్షలు నిర్వహిస్తూ రోజుకు 4 బ్యాచ్ ల చొప్పున 2 రోజులకు 8 బ్యాచ్ లుగా పరీక్షలు నిర్వహించే వారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 400 పైగా ఇనిస్టిట్యూట్స్ టైపు పరీక్షల్లో విద్యార్థినీ విద్యార్థులకు శిక్షణ ఇస్తూ స్వయం ఉపాదిగా జీవనాధారంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వం నుండి తమకు ఏ విధమైన సహాయ సహకారాలు లేకపోయినా ప్రస్తుత పరిస్థితుల్లో కనీసం 2 రోజులు పరీక్షలు నిర్వహించకుండా ఒక రోజుకే పరిమితం చేయటం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక రోజులో పరీక్షలు నిర్వహించడం వల్ల బ్యాచ్ బ్యాచ్ కి మిషన్లు మార్చుకోవడానికి సమయం చాలదని ఆందోళన వ్యక్తం చేశారు. దీనివలన విద్యార్థులపై ఒత్తిడి భారం పెరిగి పరీకల్లో తప్పటానికి కారణం కాగలదన్నారు. కావున తక్షణమే ఈ నిర్ణయాన్ని బోర్డు వారు ఉపసహరించుకొని యధావిధిగా 2 రోజులు టైపు పరీక్షలు నిర్వహించాలని ఆయన కోరారు.

## ప్రమాదకరమైన ప్రదేశాలలో నివసిస్తున్న ప్రజలని సురక్షితమైన ప్రదేశాలకు తరలించండి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ నవంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రమాదకరమైన ప్రదేశాలలో నివసిస్తున్న ప్రజలని సురక్షితమైన ప్రదేశాలకు తరలించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా గుణదల, చుట్టుగుంట, బి ఆర్ టి ఎస్ రోడ్, సాంబమూర్తి రోడ్, ధర్నా చౌక్, మ్యూజియం రోడ్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఒకటవ డివిజన్ గుణదల విజయవాడ నగరపాలక సంస్థ శివారు ప్రాంతంలో గల ఏలూరు కాలువ గట్టు వద్ద నివసిస్తున్న ప్రజల ఇళ్ళను పరిశీలించి, వారిని సురక్షితమైన ప్రాంతాలకి తరలించాలని అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధి లో గల ప్రమాదకరమైన ప్రదేశాలలో నివసిస్తున్న ప్రజలను వెంటనే సురక్షితమైన ప్రదేశాలకి తరలించాలని, కొండవాలు ప్రాంతాలు, కాలువగట్లు వద్ద ఇళ్లను నిర్మించి, నివసిస్తున్న ప్రజలు ప్రమాదానికి గురి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున వారిని గుర్తించి రెవెన్యూ శాఖ వారి సమన్వయంతో లెక్కించి, వారికి ఇళ్ళను కేటాయించాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, జాయింట్ డైరెక్టర్ (అమృత్) డాక్టర్ లత, అసిస్టెంట్ సిటీ ప్లానర్ రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం.

**కలెక్టరేట్ సిబ్బందితో ప్రవేశిక ప్రతిజ్ఞ చేయించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ.**



**మచిలీపట్నం నవంబరు 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా మన భారతదేశం విరాజిల్లుతూ ఉందని, పటిష్టమైన మన రాజ్యాంగాన్ని తయారు చేసిన మహనీయులందరినీ స్మరించుకోవడం మన కర్తవ్యం అని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. బుధవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్ తో కలిసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ భారత రాజ్యాంగ ప్రస్తావనను చదివి అందరి చేత ప్రతిజ్ఞ చేయించారుఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలోజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1949 నవంబర్ 26 వ తేదీన మన రాజ్యాంగాన్ని స్వీకరించినప్పటికీ 1950 సంవత్సరం జనవరి 26 వ తేదీన సర్వసత్తాక సంపూర్ణ రాజ్యాంగ మన దేశం అవతరించి రాజ్యాంగం అమలులోకి వచ్చిందన్నారు.మనకు స్వాతంత్రం లభించినప్పుడు ప్రపంచంలోని రాజకీయ నాయకులు మన దేశం 10 సంవత్సరాలలో ప్రజాస్వామ్యం పడిపోతుందని అనుకున్నారన్నారు. నిజానికి దేశంలో అక్షరాస్యత లేకున్నా పటిష్టమైన రాజ్యాంగం వలన నిలబడిందన్నారు.స్వాతంత్రం లభించి 75 సంవత్సరాలు దాటినప్పటికీ గొప్ప ప్రజాస్వామ్య దేశంగా ప్రపంచంలోనే గుర్తింపు పొందిందన్నారు. రాజ్యాంగ నిర్మాతలు అందరికీ సమానత్వం, సామ్యవాదం, సౌభ్రాతృత్వం తదితర అంశాలతో ఉండాలని, భవిష్యత్తులో ఎదురయ్యే స పరిస్థితులను మస్యలను ముందుగానే లోతుగా ఆలోచించి, చర్చలు జరిపి ఎన్నో జాగ్రత్తలతో భారత రాజ్యాంగాన్ని బలిష్టంగా రూపొందించారన్నారు.మనతోపాటు స్వాతంత్రం పొందిన పాకిస్తాన్లో ప్రజాస్వామ్యం ఎక్కువ కాలం నిలబడలేదన్నారు. పౌరుల ప్రాథమిక హక్కులను పరిరక్షించడానికి ఒక పెద్దపటిష్టమైన విధానాన్ని మన రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. ప్రజాస్వామ్యంలో పౌరులే ప్రభువులని స్పష్టం చేస్తూ రాజ్యాంగాన్ని రూపొందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు రాజేంద్రప్రసాద్, పండిట్ జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, అల్లాడి కృష్ణ స్వామి అయ్యంగార్, బి.ఎన్.రావు వంటి మహనీయులను స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజ్యాంగం లోని మన ప్రాథమిక హక్కులు విధులు తదితర కనీస విషయాలను విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు ఆ దిశగా దృష్టి సారించాలన్నారు. జీవితం చాలా పెద్దదని పాఠ్యపుస్తకాలు బాగా చదివితే జీవితంలో విజయం సాధించవచ్చునీ విద్యార్థులకు ఉద్బోధించారు. పోటీ పరీక్షల్లో బాగా రాణించాలంటే విషయం పైన పట్టు ఉండాలని, తెలిసిన వ్యక్తుల గురించి సొంతంగా తెలుగులో గాని ఆంగ్లంలో గాని బాగా వ్యాసం రాయగలగడం, ప్రసంగించడం ఏ రంగంలో అయినా చాలా అవసరం అన్నారు. అనంతరం గత 20 రోజులుగా పాఠశాల, మండల, జిల్లా స్థాయిలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలలో అగ్రస్థానంలో నిలిచిన విద్యార్థినులకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రము, పతకాన్ని అందజేశారు. అలాగే విద్యార్థులకు మార్గ నిర్దేశం చేసిన ఉపాధ్యాయులను ప్రశంసా పత్రాలతో కలెక్టర్ సత్కరించారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**మచిలీపట్నం నవంబరు 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం స్థానిక నాలుగో డివిజన్ జిల్లా పరిషత్ సెంటర్ లో గల స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గర్ల్స్ టీచర్స్ అడ్వాన్స్ ట్రైనింగ్ కార్యక్రమం బుధవారం మూడవ రోజు కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శోభన్ కుమార్ ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు విచ్చేసి అంబేద్కర్ పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన రాజ్యాంగ దినోత్సవ ప్రాముఖ్యతను తెలిపారు.మిగతా దేశాల రాజ్యాంగ రచనా కన్నా మన దేశ రాజ్యాంగ రచన గొప్పదని అన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రటరీ లలిత్ మోహన్ రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాజ్యాంగ రచన గురించి స్థూలంగా వివరించారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ లో మనమంతా ఉండడం మనకు ప్రత్యేక గుర్తింపు ఉంటుంది .దానికి మనమంతా సేవా దృక్పథంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.రజియా బేగం డిస్ట్రిక్ట్ కమీషనర్ ఎస్ఓసి, సుభాషిణి ఏఎన్టి, లక్ష్మి దమయంతి, మెర్సీరోజీలు ట్రైనింగ్ కొనసాగించారు. భాస్కర్ ఏఎస్ఓ పర్యవేక్షణ చేస్తున్నారు.

## అయ్యప్ప స్వామి దేవస్థానంలో స్వర్గీయ వెంకట సాయి కార్తీక్ జ్ఞాపకార్థం పువ్వాడి రాంబాబు దంపతుల అన్న ప్రసాద వితరణ





**కనిగిరి నవంబర్ 26 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు పువ్వాడి రాంబాబు ధర్మపత్ని శ్రీమతి వెంకట సుజాత దంపతులు, కుమార్తె డాక్టర్ తేజస్వి బుధవారం పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో కుమారులు స్వర్గీయ వెంకట సాయి కార్తీక్ జ్ఞాపకార్థం మాలధారణ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ప్రధాన అర్చకులు చిమట పట్టాభి స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి పువ్వాడి రాంబాబు దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్లు గుత్తి వెంకటరాజా, కావిటి వెంకటసుబ్బయ్య లు పువ్వాడి రాంబాబు కు స్వామివారి తీర్థప్రసాదాలు స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో కంబాల రోశయ్య స్వామి, ఓగూరి నరసింహారావు, పోశం శ్రీనివాసులు, అయ్యప్ప స్వాములు, భవానీ స్వాములు, గోవింద స్వాములు, శివ స్వాములు, ఆంజనేయ స్వాములు భారీ సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు ప్రదానం

**రెడ్డిగూడెం నవంబరు 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మండల పరిధిలోని రంగాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల విధ్యాలయం, కస్తూరిబా విద్యాలయంలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా జరిగిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ - విశ్వజ్యోతి స్వచ్ఛంద సేవా సంస్థ ల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ తెలుగు అధ్యాపకులు ముంగా జయరాజు, ఎస్ లిల్లెమ్మ, చాట్ల విజయకుమార్ పర్యవేక్షణలో నిర్వహించిన పోటీలు విద్యార్థులకు రాజ్యాంగం పై అవగాహన కల్పించేలా ఉందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు తబిత, ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ డైరెక్టర్ హన్న, రిటైర్ ఉపాధ్యాయులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య ప్రాణం దూలం వీర శ్యామ్ ఫణికుమార్

**కైకలూరులో రాజ్యాంగ దినోత్సవం అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు**



**కైకలూరు నవంబర్ 26 (వార్తా ప్రభ)** ఈరోజు ఉదయం రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా ఏలూరు జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు, కైకలూరు మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డి.ఎన్.ఆర్) ఆదేశాల మేరకు, వారి తనయుడు వీర శ్యామ్ ఫణి కుమార్ కైకలూరు%-%ఏలూరు రోడ్డులోని వైఎస్ఆర్సీపీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించాడు.అనంతరం మాట్లాడుతూ రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ విభాగ అధ్యక్షులు యెనుగుల వేణుగోపాలరావు, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర మైనారిటీ విభాగ కార్యదర్శి ఎం.డి. గాలిబ్ బాబు, కైకలూరు మండల పార్టీ అధ్యక్షులు సింగంశెట్టి రాంబాబు (రాము), జిల్లా ఎస్సీ సెల్ విభాగ ఉపాధ్యక్షులు బంటుమిల్లి సాధు కొండయ్య, జిల్లా మేధావులు విభాగ కార్యదర్శి సోమాల శ్యాంసుందర్, కైకలూరు టౌన్ పార్టీ అధ్యక్షులు సమయం రామాంజనేయులు (అంజి), జిల్లా మేధావులు విభాగ ప్రధాన కార్యదర్శి పంజా రామారావు, జిల్లా ప్రచార విభాగ కార్యదర్శి బండి ప్రసాద్, జిల్లా ఐటీ విభాగ ప్రధాన కార్యదర్శి దాసరి సుధాకర్, జిల్లా సోషల్ మీడియా విభాగ ఉపాధ్యక్షులు మణిమెల రాజేష్, జిల్లా వాలంటీర్స్ విభాగ ఉపాధ్యక్షులు జంగం మధుబాబు, జిల్లా ఆర్టీఐ విభాగ కార్యదర్శి బుర్ల కిరణ్, కైకలూరు మండల పార్టీ ఖజాంచి కరేటి రాంబాబు, పందిరిపల్లిగూడెం ఉపసర్పంచ్ మేడిశెట్టి మహేష్, తోట మాధవ, నేతల యోహాను, మత్తె మేయర్, సాయల నాగరాజు, వైబిఎం సాంబ, ఈతకోట శీను, అబ్దుల్ అలీం, ఎస్కే మౌలసాహెబ్, వల్లూరి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పత్రికల అక్రిడిటేషన్ సమస్యలపై సానుకూలంగా స్పందించిన సమాచార శాఖ డైరెక్టర్

**-జర్నలిస్టుల అక్రిడిటేషన్ వ్యవస్థలో జర్ణలిస్టులకు ఏర్పడిన అన్యాయాలు, కొత్త షరతుల వల్ల ఏర్పడిన తీవ్రమైన సమస్యలు, ఎంపానెల్మెంట్ను అక్రిడిటేషన్ కు అడ్డంకిగా మార్చిన వాటిపై అత్యవసర పునఃపరిశీలన మరియు సవరించిన మార్గదర్శకాలు జారీ చేయవలసిన అవసరం గురించి - నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమాచార శాఖ డైరెక్టర్ కె.ఎస్ విశ్వనాథన్ కు వినతి పత్రం అందజేసిన చిన్న పత్రికల ఎడిటర్లు...**



**అమరావతి/ నవంబరు 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జర్నలిస్టుల అక్రిడిటేషన్ వ్యవస్థలో జర్ణలిస్టులకు ఏర్పడిన అన్యాయాలు, కొత్త షరతుల వల్ల ఏర్పడిన తీవ్రమైన సమస్యలు, ఎంపానెల్మెంట్ను అక్రిడిటేషన్ కు అడ్డంకిగా మార్చిన వాటిపై అత్యవసర పునఃపరిశీలన చేసి సవరించి మార్గదర్శకాలు జారీ చేయాలని సుమారు 50 మంది స్మాల్ న్యూస్ పేపర్స్ యాజమాన్యాలకు సంబంధించిన వినతి పత్రాలను కలిపి నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ ఫౌండర్ మరియు నేషనల్ ప్రెసిడెంట్ ఆఫ్ బండి సురేంద్రబాబు ఆధ్వర్యంలో స్మాల్ న్యూస్ పేపర్స్ ఎడిటర్లు బుధవారం ఆంధ్రప్రదేశ్ స్టేట్ సెక్రటేరియట్ లోని మొదటి బ్లాకు లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు..చిన్న పత్రికల యాజమాన్యాలు మరియు నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ ఇచ్చిన వినత పత్రంపై ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ కె.ఎస్ విశ్వనాథన్ (ఐపిఎస్) స్పందిస్తూ చిన్న పత్రికలకు ఎలాంటి అన్యాయం జరగదని అందరికీ న్యాయం జరుగుతుందని, ఎవరూ ఆందోళన చెందవద్దని తెలియజేశారు.. ఏ జిల్లాలో అయినా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకువస్తే ఆ జిల్లా సమాచార శాఖ అధికారులుతో మాట్లాడి వెంటనే పరిష్కారం అయ్యేటట్లు చేస్తానని ఆయన తెలియజేశారు. రాష్ట్ర కమిషనర్ కార్యాలయంలో కూడా అధికారులు చిన్న పత్రికలకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు స్వీకరిస్తారని వారు కూడా అందరూ అందుబాటులో ఉండేటట్లు చూస్తానని కమిషనర్ తెలియజేశారు.. అన్ని రికార్డులు సరిగా ఉన్న ప్రతి ఒక్కరికి అన్ని జిల్లాల్లో సర్కులేషన్ ఆధారంగా అక్రిడేషన్ లు జారీ చేస్తామని తెలియజేశారు.. జర్నలిస్టులు, చిన్న పత్రిక ఎడిటర్లు అందరూ డాక్యుమెంట్స్ ని జిల్లా, రాష్ట్ర కార్యాలయాల్లో సబ్మిట్ చేస్తే అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్లు జారీ చేస్తామని సానుకూలంగా స్పందించారు.. చిన్న పత్రికల సమస్యలపై సానుకూలంగా స్పందించిన డైరెక్టర్ కు నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ మరియు చిన్న పత్రిక ఎడిటర్లు ధన్యవాదాలు తెలియజేసి శాలువాతో సత్కరించారు..ఈ కార్యక్రమంలో "వార్తా ప్రపంచం" చీఫ్ ఎడిటర్ బండి సురేంద్రబాబు, "అక్షర భూమి" ద్విభాషా దినపత్రిక ఎడిటర్ బిల్లా రాజు, "ప్రజాకాంక్ష" ఎడిటర్ పి. కృష్ణ, "భారత శక్తి" ఇంచార్జ్ ఈపిపి. కుమార్, "క్యాపిటల్ వాయిస్" ఎడిటర్ పి. బుచ్చిబాబు, "రాజధాని వాయిస్" ఎడిటర్ పూర్ణచంద్రరావు, "ప్రజా రిపోర్టర్" ఎడిటర్ రాజేష్, "ఆంధ్రరేఖ" ఎడిటర్ ఎం. వసంత్, "గుంటూరు నాడి" ఎడిటర్ ఏస్. భాస్కర్, "రఘురాం వార్తలు" ఎడిటర్ రఘురాం, "పల్నాడు వార్త" ఎడిటర్ మామిడి మహేష్, "ప్రజా పాలన" ఎడిటర్ పి. అప్పాజీ, "వజ్ర భారతి" ఎడిటర్ ఏడుకొండలు, "అనూష" తెలుగువారి పత్రిక ఎడిటర్ మాణిక్యరావు, "మా వారధి" తెలుగు దినపత్రిక ఎడిటర్ టి. లక్ష్మీదేవి, "పల్నాడు తెలుగు దినపత్రిక ఎడిటర్ శంకర్రావు, "అఖండ సూర్య" ఎడిటర్ వంగపాటి సురేఖ, "ఇదీ సంగతి" తెలుగు దినపత్రిక ఎడిటర్ కెవి రమణారెడ్డి, "కంజుల" తెలుగు మాసపత్రిక ఎడిటర్, "భారత శక్తి" తెలుగు దినపత్రిక ఎడిటర్ పెంటారెడ్డి, "ఉదయం" తెలుగు దినపత్రిక ఎడిటర్ సిరికొండ మరియా, "ఉదయించే సూర్యుడు" ద్విభాషా దినపత్రిక ఎడిటర్ యలమందరెడ్డి, "దళిత వికాసం" తెలుగు మాసపత్రిక ఎడిటర్ శ్యాం సుందర్, "వాగ్దేవి" తెలుగు మాసపత్రిక ఎడిటర్ కొల్లిపర నాగ కోటేశ్వరరావు, "ఈ సాయంత్రం" తెలుగు డైలీ ఎడిటర్ మాణిక్యరావు,"పవనిజం" తెలుగు దినపత్రిక ఎడిటర్ నజీర్ అహ్మద్ భాషా, "విజయ సారధి" తెలుగు దినపత్రిక ఎడిటర్ పి. వెంకటేశ్వర్లు, "కర్నూలు ప్రభ" తెలుగు దినపత్రిక ఎడిటర్ నజీర్ అహ్మద్ భాష, "సీమకిరణం" తెలుగు దినపత్రిక ఎడిటర్, "అప్ ల్యాండ్ టైమ్స్" ఎడిటర్ బండారు శ్రీనివాసరావు, "మాయావి" తెలుగు దినపత్రిక ఎడిటర్ కోలా లక్ష్మీపతి, "అఖండ భూమి" దినపత్రిక ఎడిటర్ ఎం. ఈశ్వరయ్య, "ఆదిత్య" దినపత్రిక ఎడిటర్ యార్లపాటి శ్రీధర్, "జనం ద విజన్" సాయంకాలం దినపత్రిక ఎడిటర్ వెంకటరమణమూర్తి, "న్యూస్ ఎక్స్ప్రెస్" తెలుగు దినపత్రిక ఎడిటర్ బాసూరి సాయి, "న్యూస్ ఫ్రెండ్" ఎడిటర్ మద్దినేని మానస, "యువతరం" తెలుగు దినపత్రిక ఎడిటర్ ఆర్. చంద్రశేఖర రావు. "రాయల్ స్టార్" తెలుగు దినపత్రిక ఎడిటర్ షేక్ అబ్దుల్ జలీల్, "మన తెలుగు పత్రిక" ఎడిటర్ జలీల్, "అక్షర కృష్ణ" ఎడిటర్ నాగేశ్వరరావు, "దూకుడు" మాస పత్రిక ఎడిటర్ విజయకుమార్, "తెలుగు వార్త" దినపత్రిక ఎడిటర్ ఎస్.కె జలీల్,"మహి" న్యూస్ ఎడిటర్ రామసుబ్బయ్య, విజయ సారథి స్టేట్ ఇన్చార్జి సిరివెళ్ల నాగరాజు, "జై జయం" సాయంకాల దినపత్రిక ఎడిటర్ వేణుగోపాలరావు "ఆంధ్ర రేఖ" బ్యూరో రాజేష్, ఎస్ కె న్యూస్ ఎడిటర్ సిరివెళ్ల గౌరీ పాల్గొన్నారు..

## పెనుమల్లి లో వర్గీస్ కురియన్ కు నివాళులు



**పెదన నవంబరు 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పెదన మండలం పెనుమల్లి పాల ఉత్పత్తి దారుల సహాయ సహకార సంఘం వద్ద బుధవారం నేషనల్ మిల్క్ డే భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ డాక్టర్ వర్గీస్ కురియన్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళి అర్పించారు. పాలఉత్పత్తి దారులకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పాలకవర్గ సభ్యులు పెదన మండల జడ్పిటిసి అర్జా వెంకట నగేష్ గ్రామ సర్పంచ్ గరికపాటి వెంకట రామానాయుడు విజయ డైరీ ట్రస్ట్ సభ్యులు కాగిత జయరాం నీటిసంఘం అధ్యక్షులు ఆత్మూరి వెంకటేశ్వరావు సమ్మెట రాంబాబు సమ్మెట శ్రీను గ్రామ పెద్దలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్



**పెదన నవంబరు 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారత రాజ్యాంగ 76 వ దినోత్సవం సందర్భంగా పెదన నియోజకవర్గం పెదన టౌన్ మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ బుధవారం నివాళులు అర్పించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాస్వామ్య బలం రాజ్యాంగమే - ప్రపంచంలోనే విశిష్టమైన రాజ్యాంగం మనదే.. భారత రాజ్యాంగం ప్రపంచ ప్రజాస్వామ్యంలో ఒక మైలురాయి... న్యాయం సమానత్వం, స్వేచ్ఛ సోదరభావం ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలు... విశిష్ట లక్షణాల వల్లే భారత రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది... అట్టడుగు స్థాయి నుంచి శిఖరాలకు ఎదిగిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందరికీ ఆదర్శం... దళితుల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తన జీవితాన్ని అర్పించారు....ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ఎస్సీ సెల్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

## చెనికల వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న దారపనేని



**కనిగిరి నవంబర్ 26 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పుకోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని జంగాలపల్లె గ్రామ వాస్తవ్యులు చెనికల వెంకటేశ్వరరావు, ధర్మపత్ని శ్రీమతి చెంచులక్ష్మి దంపతుల కుమార్తె లక్ష్మీ సౌభాగ్యవతి శ్రావణి, పామూరు మండలం మార్కొండపురం గ్రామపంచాయతీ పరిధిలోని భూమి రెడ్డి పల్లి గ్రామ వాస్తవ్యులు బాలే బోయిన మాలకొండ రాయుడు ధర్మపత్ని శ్రీమతి తిరుపతమ్మ దంపతుల కుమారుడు ప్రవీణ్ కుమార్ ల వివాహ వేడుకలు బుధవారం విజయవాడలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ కు అత్యంత సన్నిహితులైన చెనికల వెంకటేశ్వరరావు కుమార్తెను అక్షింతలతో ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో చెనికల చినమాల కొండయ్య (బొజ్జయ్య) మక్కా నాగరాజు, బొడ్డు వెంకటేశ్వరరావు, చెనికల నాగేశ్వరరావు, చెనికల శ్రీనివాసరావు, బొడ్డు సుధాకర్, బొడ్డు రవి, బొడ్డు పెద దానమయ్య, చిన్నదానమయ్య, మానం నాగేశ్వరరావు, మానం సాయి, మానం కిరణ్, చెనికల రామయ్య చెనికల బ్రదర్స్, మానం బ్రదర్స్, బొడ్డు బ్రదర్స్, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.

## చుక్కల భూములను రిలీజ్ చేయాలి కలెక్టర్ బాలాజీ ని కోరిన వేదవ్యాస్.



**మచిలీపట్నం నవంబరు 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అపరిష్కృతంగా ఉన్న చుక్కల భూముల సమస్యను వెంటనే పరిష్కరించాలని శాసనసభ మాజీ సభాపతి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేద వ్యాస్ కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం నాడు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ని కలుసుకొని 22 ఎ భూముల సమస్య తీవ్రత గురించి వివరించారు. జిల్లాలో గత 50 సంవత్సరాలుగా ఈ సమస్యను రైతులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విభజన అనంతరం ఏర్పడిన కృష్ణాజిల్లాలోనే 18 వేల మంది రైతులు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారని కలెక్టర్ కు వివరించారు. ఇందుకు సంబంధించి దాదాపు 12 వేల ఎకరాల పాసుబుక్కులను కూడా రుద్దు చేయడం జరిగింది అన్నారు. దీంతో సంబంధిత భూములకు రిజిస్ట్రేషన్లు కూడా నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వ్యాస్ తెలిపారు. వెంటనే ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపాలని తాను కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మరోసారి మాట్లాడ తానని అన్నారు. అలాగే జిల్లాకు సంబంధించిన మరికొన్ని సమస్యలను కూడా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా పెదన నియోజకవర్గం లో రెండవ పంట సాగుకు అనుమతి ఇవ్వకపోవడం వల్ల రైతుల పడుతున్న ఆవేదనను కూడా కలెక్టర్ దృష్టిలో పెట్టారు.

## ఏసీఏ అడ్మిన్స్ట్రేషన్ నూతన కార్యాలయ భవనంలో పూజ కార్యక్రమాలు

**ముఖ్యఅతిథిగా హాజరైన ఏసీఏ ప్రెసిడెంట్,ఎంపీ కేశినేని శివనాథ్**



**విజయవాడ పశ్చిమనవంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పటమట కృష్ణవేణి స్కూల్ రోడ్డులో సిద్ధం అవుతున్న ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) కొత్త అడ్మినిస్ట్రేషన్ కార్యాలయ భవనంలో బుధవారం పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏసీఏ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) హాజరయ్యారు. ఆయనతోపాటు ఏసీఏ కోశాధికారి దండమూడి శ్రీనివాసరావు, సిఏవో జై కిషన్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో కె.డి.సి.ఎ ప్రెసిడెంట్ పొట్లూరి శ్రీనివాస్, అంపైర్స్ కమిటీ చైర్మన్ రామకృష్ణ, మాజీ క్రికెట్ మహిళ క్రీడాకారులు నాగమణి, మౌనిక, మంగళగిరి క్రికెట్ క్రీడాకారులు, మంగళగిరి క్రికెట్ స్టేడియం మేనేజర్ భాస్కర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు బళ్ళ రాజు.



**కలిదిండి నవంబర్ 26 (వార్తాప్రభ)** ఏలూరు జిల్లా,కలిదిండి మండలం, కొండంగి పంచాయితీ యడవల్లి గ్రామంలో పాకలపాటి కృపానందం%-%రత్నకుమారి దంపతుల కుమారుడు ఒబధ్య వివాహ ఆహ్వాన కార్యక్రమంలో కలిదిండి మండల టిడిపి ఎస్సీ సెల్ నాయకులు బళ్ళ రాజు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వధూవరులను ఆశీర్వదించిన బళ్ళ రాజు, గ్రామస్తులు అందించిన ప్రేమాభిమానాలను కొనియాడారు. కార్యక్రమానికి యడవల్లి గ్రామ ప్రజలు, అభిమానులు, స్థానిక నాయకులు పెద్దఎత్తున హాజరై వధూవరులకు ఆశీస్సులు, శుభాకాంక్షలు అందించారు.

# మహోన్నతం.. మన రాజ్యాంగం

**-పదకొండవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ జి. సుబ్రహ్మణ్యం గారు**




**గుడివాడ,నవంబర్ 26 (వార్తాప్రభ) :** భారత ప్రజలకు 76 ఏళ్లుగా అనుక్షణం తోడుగా, నీడగా ఉంటూ వస్తున్న రాజ్యాంగ ఔన్నత్యాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతని మండల న్యాయసేవాధికార కమిటి చైర్మన్ మరియు పదకొండవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ జి. సుబ్రహ్మణ్యం గారు అన్నారు. బుధవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా న్యాయమూర్తి సుబ్రహ్మణ్యం గారు ముందుగా కోర్టు సిబ్బంది చేత రాజ్యాంగ ప్రవేశికను చదివించారు. తదుపరి న్యాయ దినోత్సవం సందర్భంగా లాయర్లకు, కోర్టు సిబ్బందికి ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. రాజ్యాంగం ప్రతి ఒక్కరికి ప్రత్యేక హక్కులను కల్పించిందని, ఎటువంటి అసమానతలు లేని రాజ్యాంగం మనకు ఉన్నదని, ప్రపంచంలో అత్యంత ధృడమైన రాజ్యాంగం మన భారత రాజ్యాంగం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీ వాసుదేవ్ గారు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి పి. గాయత్రి గారు, అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కుమారి డి. అరుంధతి గారు, బార్ అసోసియేషన్ తుమ్మలచర్ల శ్రీనివాసులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

- స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..
- శ్రీ సుబ్రహ్మణ్య షష్టి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము.. కూటమి నేతలు





**గుడివాడ,నవంబర్ 26 (వార్తాప్రభ) :** శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. గుడివాడ రూరల్ మండలం పర్నాస గ్రామంలో పెంచేసి ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామివారి షష్టి వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము...కూటమి నాయకులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్యే రాము మరియు కూటమి నాయకులకు వేద పండితులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించగా.. దేవస్థాన కమిటీ పెద్దలు గౌరవ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, మండల టిడిపి నాయకులు కర్రె వెంకటగిరి, చీకటి శేషగిరిరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోరీపర్తి సుబ్బారావు, డైరెక్టర్ రషీద్ బేగ్, దేవస్థాన కమిటీ పెద్దలు కట్టా సుబ్రహ్మణ్యం, కుమారస్వామి, వెంకటేశ్వరరావు, గొర్ల ప్రసాద్, గొల్ల సుబ్బారావు, గోరిపర్తి శ్రీనివాసరావు, బచ్చుల శివ, పల్లపోతు బసవయ్య పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థాన ఉప ఆలయమైన శ్రీ వల్లి దేవసేన సమేత అనంత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో.. :** స్థానిక శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థాన ఉప ఆలయమైన శ్రీ వల్లి దేవసేన సమేత అనంత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో సుబ్రహ్మణ్య షష్టి వేడుకలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. బుధవారం తెల్లవారుజాము నుండి స్వామివారికి శైవాగమ శాస్త్ర ప్రకారం వేద పండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. షష్టి పర్వదినం సందర్భంగా స్వామి వారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో వస్తున్న భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని దేవస్థానం ఈవో కందుల గోపాలరావు తెలిపారు. విఘ్నేశ్వర పూజతో సుబ్రహ్మణ్య షష్టి వేడుకలు ప్రారంభించామన్నారు. తెల్లవారుజాము నుండి స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, అష్టోత్తర శత కలశములతో క్షీరాభిషేకాలు నిర్వహించినట్లు ఈవో గోపాలరావు తెలిపారు. షష్టి వేడుకల్లో దేవస్థానం ధర్మకర్తల కమిటీ చైర్మన్ నేరుసు సుభాష్ చంద్రబోస్, ధర్మకర్తల కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గ్రామాల అభ్యున్నతే.. దేశ అభ్యుదయం : కెడిసిసి బ్యాంక్ చైర్మన్ రఘురాం

- గుడ్లవల్లేరు కేడీసీసీ బ్యాంక్ లో పట్టాభి సీతారామయ్య, అస్వర్ధ నారాయణమూర్తి కాంస్య విగ్రహాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాము.. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ రఘురాం లు



**గుడివాడ,నవంబర్ 26 (వార్తాప్రభ) :** గ్రామాల అభ్యున్నతి ద్వారానే దేశ అభ్యుదయం సాకారమవుతుందని కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము లు పేర్కొన్నారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు కేడీసీసీ బ్యాంకు ప్రాంగణంలో కేడీసీసీ సెంట్రల్ బ్యాంక్ వ్యవస్థాపకులు భోగరాజు పట్టాభి సీతారామయ్య, గుడ్లవల్లేరు భూమి తనకా బ్యాంక్ 35 ఏళ్ల అధ్యక్షులు అడుసుమిల్లి అశ్వర్ధ నారాయణమూర్తి కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాలు బుధవారం ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముతో కలిసి రిమోట్ ద్వారా కాంస్య విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం రఘురాం, ఎమ్మెల్యే రాము, ఏపీ ఎస్డబ్ల్యుసి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు తదితర ప్రముఖులు సీతారామయ్య, నారాయణ మూర్తిల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేడుకల్లో భాగంగా జరిగిన సభలో బ్యాంకు చైర్మన్ రఘురాం, ఎమ్మెల్యే వెనిగండ్ల రాములు మాట్లాడుతూ గత కాలంలో సమాజం కోసం పాటుపడిన మహానుభావులను స్మరించుకుని వారి విగ్రహాలను ఏర్పాటు చేయడమే కాకుండా గతం, వర్తమానాన్ని బేరీజు చేసుకొని మనందరం ముందుకు వెళ్లాలన్నారు. పట్టాభి రామ్ ,నారాయణ మూర్తి లాంటి మహాను బావులు ముందు చూపుతో వేసిన బాటలు నేటి తరానికి మేలు జరుగుతుందన్నారు. రావి, పిన్నమనేని లు మాట్లాడుతూ సమాజ ఉన్నతికి ఎన్నో సేవలు అందించిన మహానుభావుల విగ్రహాలను బ్యాంకు ప్రాంగణంలో ఏర్పాటు చేయడాన్ని హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో గుడివాడ జనసేన ఇంచార్జి శ్రీకాంత్, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ యార్లగడ్డ రవికుమార్, మండల టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, గ్రామ టిడిపి అధ్యక్షులు రంగబాబు, గుడ్లవల్లేరు పిఎసిఎస్ అధ్యక్షులు వెనిగళ్ళ నాగేశ్వరరావు, టిడిపి నాయకులు జంగం మోహన్ రావు, చాపరాల బాలాజీ, నవాబు, శివప్రసాద్, పోలవరపు వెంకట్రావు, నాగర్, రామారావు, కేడీసీసీ బ్యాంక్ సీఈఓ మనోహర్ శ్యాం, కేడీసీసీ ఉద్యోగులు, ట్రస్టు సభ్యులు, మండల ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ వైకాపా ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

- అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు నాయకులు..





**గుడివాడ,నవంబర్ 26 (వార్తాప్రభ) :** భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళ్లు పూర్తి అయిన నేపథ్యంలో గుడివాడ వైకాపా కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం మనదేనని విద్యార్థులకు భారత రాజ్యాంగం పై అవగాహన కల్పించాలని, అంబేద్కర్ ఆశయాల సాధనకు యువత ముందుకు సాగాలని రాజ్యాంగాన్ని గౌరవించి ,రాజ్యాంగ విలువల పై ప్రజలను చైతన్య పరచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా ఎస్సీ విభాగ రాష్ట్ర అధికార ప్రతినిధి మెండా కిరణ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మట్టా జాన్ విక్టర్, చుండూరి శేఖర్, రేమల్లి నీలకంత్, తోట రాజేష్, కాకొల్లు ప్రసాద్, రావూరి చిన్న, బెజ్జం సువర్ణ రాజు, చింతా నాని, మెండా గంగాధర్, మెండా మధుబాబు, మెండా కరుణ్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

**చౌటపల్లి శాఖా గ్రంథాలయంలో.. :** రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని చౌటపల్లి శాఖా గ్రంథాలయంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తర్వాత రాజ్యంగ పీఠిక చదివించడం జరిగింది. అనంతరం విద్యార్థులకు దేశంలో అసమానతలు లేని స్వేచ్ఛా భారతావని కోసం అహర్నిశలు శ్రమించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారిని స్మరించు కోవాలని అన్నారు. రాజ్యాంగ అవతరణ దినోత్సవం సందర్భంగా జడ్పీహెచ్ఎస్ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయడమైనది. పై కార్యక్రమాల్లో చౌటపల్లి గ్రంథాలయ నిర్వాహకుడు జీ. రత్న చంద్ర, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బేటి బచావో.. బేటి పడావో

- ఆడపిల్లలను బ్రతికిద్దాం బి ఆడపిల్లలను రక్షిద్దాం
- ఐసిడిఎస్ కార్యాలయంలో ఆడపిల్లల రక్షణపై ప్రత్యేక కార్యక్రమం



**నందిగామ,నవంబర్ 26 (వార్తాప్రభ) :** ఐసిడిఎస్ ప్రాజెక్ట్ నందిగామ సిడిపిఓ జే లక్ష్మీ భార్గవి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో బేటి బచావో బేటి పడావో, ఆడపిల్లలను బ్రతికిద్దాం ఆడపిల్లలను రక్షిద్దాం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను దత్తత తీసుకోవడం వారి ఆలనా పాలనా గురించి ఆరోగ్య శాఖ మహిళ పోలీసులు అంగనవాడీలు కలిసి తల్లులకు కౌన్సిలింగ్ ఇవ్వటం. ఆడపిల్లలకు ఆపద సమయంలో టోల్ ఫ్రీ నెంబర్లు డిస్ప్లే చేయడం. ఆడపిల్లలను చదివిద్దాం ఆడపిల్లలను బతికిద్దాం ఆడపిల్లలను రక్షిద్దాం అనే నినాదంతో ఈ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో లక్ష్మీ భార్గవి మాట్లాడుతూ బాల్యవివాహాల గురించి 18 సంవత్సరాలు లోపు ఆడపిల్లలను 21 సంవత్సరాలు లోపు మగ పిల్లలకు వివాహం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం గురించి కూడా తెలియజేయడం జరిగింది. అన్ని గ్రామాల్లో 11 మంది సభ్యులతో ఫీల్డ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది. చైల్డ్ కమిటీకి మహిళ పోలీస్ కన్వీనర్ గా ఉంటారని తెలియజేయడం జరిగినది. కమ్యూనిటీ మేనేజ్మెంట్ అప్డేటెడ్ న్యూట్రిషన్ వయసుకు తగిన ఎత్తు బరువు లేని పోషక ఆహారం లోపం కలిగిన వ్యక్తులను మెడికల్ చెక్ అప్ చేయించి పోషకాహార విషయంలో అన్ని విషయాలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నందిగామ పిడిఎస్ డిప్యూటీ తాసిల్దార్,విజయ వాహిని చారిటబుల్ ట్రస్ట్, డిపిఓ శ్రీనివాస్ భాగ్యలక్ష్మి ఐసిడిఎస్ సూపర్వైజర్లు దాసుగారు తల్లులు అంగన్వాడీ కార్యకర్తలు సహాయకులు పాల్గొనడం జరిగినది.

# ఇండియా కరెన్సీ మీద అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలి

**-ఎస్సీ బీసీ మాలల పరిరక్షణ సమైక్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కర్రా గాబ్రియేలు**




**గుడివాడ,నవంబర్ 26 (వార్తాప్రభ) :** భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక నెహ్రూ చౌక్ సెంటర్‌లో ఉన్న బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎస్సీ బీసీ మాలల పరిరక్షణ సమైక్య సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు కర్రా గాబ్రియేలు, సెక్రటరీ గంజి వరప్రసాదరావు లు తదితర నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కర్రా గాబ్రియేలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని గౌరవించి రాజ్యాంగంలో ఉన్న ఆశయాలను అందరూ ముందుకు తీసుకెళ్లాలని అంబేద్కర్ ఏవిధంగా ఉండాలని రాజ్యాంగం రాశారు. ప్రతి ఒక్క విషయాన్ని అందరూ ముందుకు తీసుకె ళ్లాలని ఈ రోజున ప్రభుత్వాలు నడుస్తున్నాయి అంటే దానికి ముఖ్య ఉద్దేశం మన రాజ్యాంగం 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని సందర్భంగా ప్రభుత్వ ఇండియా ప్రభుత్వాన్ని ఆయన చిత్రాన్ని ముద్రించి ఇండియన్ కరెన్సీ మీద విడుదల చేయాలని డిమాండ్ చేసారు.

# ధాన్యపు రాశులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**గుడివాడ,నవంబర్ 26 (వార్తాప్రభ) :** జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గుడ్లవల్లేరు మం॥ వేమవరం పాలెం గ్రామానికి సమీపంలో పెడన -గుడివాడ ప్రధాన రహదారిపై రైతులు ఆరబెట్టిన ధాన్యపు రాశులను పరిశీలించారు. బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ జిల్లా కేంద్రం మచిలీపట్నం నుండి గుడివాడ వైపు ప్రయాణిస్తూ మార్గమధ్యంలో ఆగి రైతులు ఆరబెడుతున్న ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. గుడ్లవల్లేరు మం॥ వేమవరం పాలెం గ్రామానికి చెందిన అబ్దుల్ సలాం, ఎకరం 50 సెంట్ల పొలంలో పండించిన ఎంటియు 1318 రకం ధాన్యం పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిన్న మంగళవారం వరి కోత యంత్రంతో కోత కోసి ధాన్యాన్ని ఆరబెట్టానని, అయితే ఇటీవలి తుపానుకు చేను ఈత ఈనిందని, ఆ సమయంలో వర్షాలకు తడవడం వల్ల మానుగాయ తెగులు వచ్చిందని రైతు కలెక్టర్‌కు తెలిపారు.

# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కి ఘన నివాళ్లులు



**పెనుగంచిప్రోలు, నవంబర్ 26 (వార్తాప్రభ) :** భారత దేశ ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందించిన మన రాజ్యాంగం ఆమోదించబడి నేటికి 76 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దేశ ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవం శుభాకాంక్షలు తెలుపు తూ భారత దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన పవిత్ర గ్రంథం మన రాజ్యాంగ .దేశ సమగ్రతను రక్షిస్తూ 26 నవంబర్ 1949, మన దేశ రాజ్యాంగం ఘనత ను పలువు నేతలు స్లాగించారు. ఈ పెనుగంచిప్రోలు సోసైటీ అధ్యక్షులు కర్ల వెంకటనారాయణ, మాజీ జడ్పిటిసి గజ్జి కృష్ణ మూర్తి, ఎస్ సి సెల్ నాయకులు మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుదీర్ బాబు, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహ కమిటీ చైర్మన్ మరియు మండల ప్రెస్ క్లబ్ కన్వీనర్ బోళ్ల రవికుమార్ తదితరులు అంబేద్కర్ ప్రపంచానికే ఆదర్శనీయులుగా, సిద్ధాంతకర్తగా వారు పేర్కొన్నారు. ముందుగా పెనుగంచిప్రోలు లోని తూర్పు దళిత వాడ లోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం కు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళులు అర్పించారు. మన రాజ్యాంగం మనకు ప్రాథమిక హక్కులు, విధులు, భావ ప్రకటన స్వేచ్ఛ, సమానత్వం వంటి ఎన్నో వరాలను ప్రసాదించింది. దేశాన్ని ఒకే తాటిపై ఐక్యంగా నడిపించే దారిని చూపే దిక్సూచి అయిన మన రాజ్యాంగానికి కట్టుబడి ఉండి, దేశ ప్రయోజనాలను పరిరక్షించుకుందాం.రాజ్యాంగాన్ని గౌరవిస్తూ... బాధ్యతగల పౌరులుగా జీవిద్దాం.భారత రాజ్యాంగం 76వ వార్షికోత్సవం సంధర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని, రూపకర్తలను స్మరించుకుంటూ...అందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మై నార్టీ సెల్ నాయకులు మహమ్మద్ అజాద్, కంభం చిరంజీవి చేని కొండ బాబు, కంచ పోగు రవి, తుమ్మల చిన్న నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా 75వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**గుడివాడ,నవంబర్ 26 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో 75వ భారతరాజ్యాంగ దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు రాజ్యాంగముతో ముడిపడి ఉందని రాజ్యాంగ ఔన్నత్యాన్ని కాపాడుకోవలసిన భాధ్యత దేశ పౌరులందరి మీద ఉందని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఇందులో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనగా ప్రథమ బహుమతిగా థర్డ్ బి.ఎ. విద్యార్థి భరద్వాజ్, ద్వితీయ బహుమతి ఫస్ట్ బి.ఎ. అరవింద ప్రియదర్శిని, తృతీయ బహుమతిగా సెకండ్ బి.ఎ. గౌరిశంకర్లకు ప్రశంసాపత్రాలను, పుస్తకాలను బహూకరించారు. ఈ కార్యక్రముమలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి బి.ఎస్.ఎస్. పద్మజ, చరిత్ర అధ్యాపకురాలు శ్రీమతి ఎన్.నాగలక్ష్మి, రాజనీతిశాస్త్రం అధ్యాపకురాలు కుమారి ఎ.సునీత పాల్గొని విద్యార్థిని, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్యసద్ది ప్రారంభం



**కోడూరు,నవంబర్ 26 (వార్తాప్రభ) :** కోడూరు అయ్యప్ప స్వామి దేవాలయంలో మాల ధరించిన స్వాములకు నిత్యసద్ది కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించినట్లు ఆలయ ధర్మకర్త బడే భావన్నారాయణ తెలిపారు. ఈనెల 26 వతేది నుండి జనవరి 5 వ తేదీ వరకు 41 రోజుల పాటు మండల పరిధిలో మాల ధరించిన స్వాములు అందరికీ ఉచిత చద్ది (అన్నదానం) కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కావున దేవాలయంలో జరుగునిత్య చద్ది కార్యక్రమానికి, మండల ప్రజలు,మాల ధరించిన స్వాములు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# అంగరంగ వైభవంగా షష్టి దివ్య కళ్యాణ మహోత్సవం..

**-భక్తులతో కిక్కిరిసిన మోపిదేవి ఆలయం**





**మోపిదేవి/అవనిగడ్డ,నవంబర్ 26 (వార్తాప్రభ) :** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా భాసిల్లుతున్న మోపిదేవిలోని స్వయంభూ శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో సుబ్రహ్మణ్య షష్టి దివ్య కల్యాణ మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ విచ్చేసి కల్యాణ మహోత్సవం ఆసాంతం తిలకించారు. దేవాదాయ శాఖ తరపున, చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల అనువంశిక ధర్మకర్తలు చల్లపల్లి జమిందారులు యార్లగడ్డ వంశీయుల తరపున స్వామివారికి, ఉభయ దేవేరులకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు పట్టు వస్త్రాలు సమర్పించారు. బ్రహ్మశ్రీ కొమ్మూరి ఫణి కుమార్ శర్మ, ప్రధాన అర్చకులు బుద్దు పవన్ కుమార్ శర్మ, ఘనాపాటి నౌడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్య శర్మ, ముఖ్య అర్చక బుద్దు సతీష్ శర్మ లతో పాటు పలువురు పండితుల వేద మంత్రాల నడుమ షష్టి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చి కళ్యాణ మహోత్సవం తిలకించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, తహసీల్దార్ ఎం .హరినాథ్, దేవస్థానం సూపరింటెండెంట్ అచ్యుత మధుసూధనరావు, అవనిగడ్డ, చల్లపల్లి సీఐలు యువకుమార్, ఈశ్వరరావు, ఎస్ఐలు పామర్తి గౌతమ్ కుమార్, కేవై దాస్, వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.సాయంత్రం మయూర వాహనం పై స్వామివారి గ్రామోత్సవ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.

# గుడివాడ ఆర్డిఓ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించిన జిల్లా కలెక్టర్




**గుడివాడ,నవంబర్ 26 (వార్తాప్రభ) :** జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ బుధవారం మధ్యాహ్నం గుడివాడ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) కార్యాలయాన్ని సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. వివిధ అంశాలకు సంబంధించిన రిజిస్టర్లు, నెలవారి నివేదికలు, పలు సర్వేల పురోగతి, కార్యాలయంలోని ఖాళీ పోస్టులు తదితర వివరాలపై గుడివాడ ఆర్డిఓను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ఆయన డిస్పాచ్ రిజిస్టర్, పే బిల్, ట్రెజరీ రీకన్సిలేషన్, ట్రెజరీ బిల్ రిజిస్టర్, టూర్ ప్రోగ్రాం, ల్యాండ్ అక్విజిషన్, ల్యాండ్ ఎంక్రోచ్మెంట్ యాక్ట్, ఆర్ ఓ ఆర్, హౌస్ సైట్స్ తదితర రిజిస్టర్లను స్వయంగా పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ జి బాలసుబ్రహ్మణ్యంతో పాటు కార్యాలయ ఉద్యోగులు ఉన్నారు.

# మహిళలు ఇప్పటికీ మానసిక వేదనకు గురవుతున్నారు

## –అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జి. వందన




**నందిగామ,నవంబర్ 26 (వార్తాప్రభ) :** మహిళలకు ప్రభుత్వాలు అనేకమైన సంరక్షణ చట్టాలు అమలు చేస్తున్నప్పటికీ శారీరక హింసకు, మానసిక మనో వేదనకు గురవుతున్నారని నందిగామ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జి. వందన పేర్కొన్నారు. మంగళవారం జాతీయ వరకట్నపు నిషేధపు దినోత్సవం, రాజ్యాంగపు న్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక వెలుగు ప్రాజెక్ట్ కార్యాలయము నందు నందిగామ బార్ అసోసియేషన్ కౌన్సిల్ సభ్యుడు వేల్పుల కిషోర్ అధ్యక్షతన జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ వరకట్న నిషేధపు చట్టం 1961లో అమలు లోనికి వచ్చిందని, ఇప్పుడు ఉన్న ఆధునిక యుగంలో విద్య, వైద్య,సాంకేతిక రంగాల్లో మహిళలు ముందుకు దూసుకుపోతున్నారని, మహిళలపై ప్రతిక్షణం మానసిక హింసకు గురవుతున్నారని, ఇటువంటి వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదన్నారు. వివాహ సమయంలో కట్నం ఇచ్చిన తీసుకున్న నేరమేనని, అటువంటి ఆచారాలకు మహిళలు దూరంగా ఉండాలని, 76వ రాజ్యాంగ న్యాయ దినోత్సవం సందర్భంగా చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు షేక్ దాదా హుస్సేన్, బొమ్మిశెట్టి ఫణి కుమార్, కొమ్మినేని మౌళేశ్వరరావు, కోర్టు స్టాఫ్ గంగా జ్యోతి, ఏ పి ఎం రవీంద్రబాబు, సీసీలు, మహిళలు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా సుబ్రమణ్య స్వామి షష్టి వేడుకలు

## -ప్రత్యేక పూజలు నిర్వహించడమే కాక, వేలాది మంది భక్తులకు అన్న సమారాధన నిర్వహించిన నిర్వాహకులు







**విజయవాడ,నవంబర్ 26 (వార్తాప్రభ) :** మధురానగర్ లో స్వయం భూగా వెలసిన శ్రీ బాల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో మూడు రోజులు పాటు జరిగే సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి ఉత్సవాలు కన్ను లపండువగా జరుగుతున్నాయు షష్టి ఉత్సవాలలో రెండోవ రోజు బుధ వారం శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణం నిర్వహించారు.. ఈ కళ్యాణం లో సుమారు 70 మంది దంపతులు పాల్గొని స్వామి వారి కళ్యాణం నిర్వహించారు... ముందుగా శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఉత్సవమూర్తులను మేళతాళా లతో, మంగళ వాయిద్యాలతో కళ్యాణ ప్రాంగణానికి తీసుకుని వచ్చారు..ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ యువనాయకులు బోండా రవితేజ , స్థానిక నాయకులు అడపా కోటేశ్వరరావు, సింగం వెంకన్న, కార్పోరేటర్ లక్ష్మీపతి, పెద్దిరెడ్డి వెంకటేశ్వరరావు, కిషోర్, తదితరులు పాల్గొని స్వామివారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు... అనంతరం , ఆలయ కమీటీ సభ్యులు దాతల సహకారంతో వేలాది మందికి అన్నప్రసాదాన్ని అందజేశారు... ఈ మూడురోజుల పాటు సెం ట్రల్ ఎసిపి దామోదర్ ఆధ్వర్యంలో గుణదల సిఐ వాసిరెడ్డి శ్రీనివాసరా వు, ట్రాఫిక్ సిఐ కిషోర్ బాబు, ఎస్ఐ లు జె. లక్ష్మణరావు , సిబ్బంది భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేశారు... ఈ కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయ అభివృద్ధి కమీటీ సభ్యులు, మహిళ భక్తులు తదితరులు పాల్గొన్నారు...

# రైతన్నా..మీకోసం పంచసూత్రాలు రైతులకు దోహదపడతాయి-డా.ఎం.హనుమంతరావు

- తోలుకకోడు గ్రామంలో రైతన్నా...

మీకోసం పై రైతులకు అవగాహన





**మైలవరం (తోలుకోడు),నవంబర్ 26 (వార్తాప్రభ) :** రైతన్నా మీకోసం పంచసూత్రాలు రైతులకు ఎంతగానో దోహద పడతాయని పశు సంవర్ధక శాఖ,ఎన్టీఆర్ జిల్లా సంయుక్త సంచాలకులు డా.ఎం. హనుమంత రావు అన్నారు.ఈ నెల 24 నుంచి 29 వరకు జరుగుతున్న రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా మైలవరం మండలంలోని తోలుకోడు గ్రామంలో బుధవారం రైతులకు రైతన్నా మీకోసం పంచ సూత్రాల అమలుపై డా.హనుమంతరావు అవగాహన కల్పించారు.ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. వ్యవసాయ మరియు అనుబంధ రంగాల ద్వారా రైతులకు అందజేయుచున్న వివిధ సంక్షేమ కార్యక్రమాల గురించి ఆయన వివరించారు.కొత్త ప్రభుత్వం రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా ఎలా తీసుకు వెళ్తున్నదీ వివరించారు.ఈ కార్యక్రమములో మైలవరం పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు, డా.హరి హర నాథ్,ఇనుగంటి శోభన్ బాబు,స్థానిక ప్రజా ప్రతినిధులు,రైతులు పాల్గొన్నారు.

# గుంటలను సొంత నిధుల తో పూడ్చిన ఎంపిటిసి విజయలక్ష్మి...



**పెనుగంచిప్రోలు, నవంబర్ 26 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లో అనిగండ్ల పాడు నుంచి పెనుగంచిప్రోలు వరకు వరదలకు పాడైన రహదారుల గుంతలకు బుధవారం ఎంపీటీసీ సభ్యురాలు పొందూరు విజయలక్ష్మి తన సొంత నిధులు హెచ్చించి రహదారి గుంతలు పూడ్చారు. ఈ కార్యక్రమంలో వలం కొండ శ్రీనివాసరరావు, తోట గోపి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో సిబ్బంది తో ప్రతిజ్ఞ చేయించిన ఆలయ ఏ.ఈ.ఓ.



**పెనుగంచిప్రోలు,నవంబర్ 26 (వార్తాప్రభ) :** శ్రీయుత దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశముల మేరకు శ్రీ అమ్మవారి దేవాలయం నందు యావన్మంది సిబ్బంది హొంగార్డ్స్ తో సహా బుధవారం ఉదయం 11 గంటలకు ఫార్మషన్ డే సందర్భముగా శ్రీ అమ్మవారి నిత్య కళ్యాణ మండపం వద్ద సిబ్బందిచే ఆలయ ఏఈఓ జంగం శ్రీనివాసరావు సిబ్బంది తో ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్య ఖర్చులు నిమిత్తం 13,000 /- వేల రూపాయలు సహాయం అందించిన దానశీలురు



**హనుమాన్ జంక్షన్, నవంబర్ 26 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం పెరికీడు ఆదినారాయణ కాలనీవాసి అబ్బూరి రెడ్డియ్య కుమార్తె అబ్బూరి కృపావరం గొంతు క్యాన్సర్ తో బాధపడుతుంది. వైద్య పరీక్షల కోసం గ్రామ ప్రముఖులు కొల్లిమర్ల వెంకట రంగారావు 5,000/- వేల రూపాయలు, హనుమాన్ జంక్షన్ వాసవీ సేవా ట్రస్ట్ 5,000/- వేల రూపాయలు,నందూరు సత్యవెంకటేశ్వర శర్మ 3000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో నందూరి సత్య వేంకటేశ్వర శర్మ, వెత్సవేంకటేశ్వరరావు ,మెరుగుమాల వేణు తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్. అంబేద్కర్ కి ఘనంగా నివాళ్లులు అర్పించిన ఎంపిపి



**పెనుగంచిప్రోలు, నవంబర్ 26 (వార్తాప్రభ) :** 76వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పెనుగంచిప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించిన సందర్భంలో మండల పరిషత్ అధ్యక్షుడు మర్కపూడి గాంధి బుధవారం పాల్గొని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మహోన్నత సేవలను స్మరించుకుంటూ, రాజ్యాంగం అందించిన హక్కులు, స్వేచ్ఛలు, సమానత్వం మరియు న్యాయం వంటి విలువలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. రాజ్యాంగం దేశ అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని, ప్రజాస్వామ్యం బలోపేతం కావడానికి అందరూ రాజ్యాంగస్ఫూర్తితో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్%-%ఎంపీపీపీ గుంటుపల్లి శ్రీనివాసరావు (వాసు), ఎంపీడీవో జి. శ్రీను, ఏ ఓ..కె. సిద్ధారెడ్డి , ఏపీవో . జనార్ధన్, మండల కార్యాలయ సిబ్బంది మరియు పలువురు పాల్గొన్నారు.

# రైతులకు నష్టం కలగకుండా ధాన్యం కొనుగోలును తక్షణమే పూర్తి చేయండి

## –కలెక్టర్ కు రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశం





**మచిలీపట్నం,నవంబర్ 26 (వార్తాప్రభ) :** రానున్న తుఫాను కారణంగా రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. బుధవారం ఉదయం మంత్రివర్యులు మొవ్వ మండలం కారకంబాడు గ్రామ పర్యటన సందర్భంగా మార్గమధ్యలో పామర్రు సెంటరు నుండి గుడివాడ వెళ్లే రహదారిలో రైతులు ఒకవైపు ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. దాన్యం కొనుగోలుపై రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. మిల్లర్లు, అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో వాహనాలు రాక ధాన్యం కొనుగోలులో తాము ఇబ్బందులు పడుతున్నామని, రైతులు మంత్రి దృష్టికి తీసుకొని వచ్చారు. అంతేకాకుండా రంగు మారిన దాన్యం మిల్లర్లు తీసుకోవడం లేదని, ఆ ధాన్యాన్ని కూడా తీసుకునే విధంగా తగిన సహాయం చేయాలని రైతులు మంత్రికి విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రివర్యులు వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తో సెల్ఫోన్లో మాట్లాడుతూ రానున్న తుఫాను వలన రైతులకు ఎలాంటి నష్టము వాటిల్లకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. రైతులకు ఉన్న చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఇక్కడ రైతులంతా రహదారి వెంబడి ధాన్యం ఆరబోసుకుని ఉన్నారని, వెంటనే ధాన్యం రవాణాకు వాహనాలు ఏర్పాటు చేసి వచ్చే 4 రోజుల్లో మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు జిల్లా యంత్రాంగం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. పామర్రు నియోజకవర్గానికి సంబంధించి మిల్లర్లు, ధాన్యం కొనుగోలుకు సంబంధించిన అధికారులందరినీ సమన్వయపరిచి రైతుల ఇబ్బందులను తొలగించే విధంగా చొరవ చూపాలన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ఎన్నారైలు ముందుకు రావాలి : యార్లగడ్డ

## –దాతల సాయంతో నిర్మించిన పంచాయతీ కార్యాలయం ప్రారంభం





**గన్నవరం,నవంబర్ 26 (వార్తాప్రభ) :** విదేశాల్లో స్థిరపడిన తెలుగువారు తాము పుట్టిన గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పిలుపునిచ్చారు. గన్నవరం మండలం బిబి.గూడెం గ్రామంలో రూ. 55 లక్షల వ్యయంతో దాతల సహకారంతో నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని బుధవారం ఉదయం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ప్రభుత్వ నిధులతో గ్రామాల అభివృద్ధికి నిధుల కొరత వల్ల జాప్యం జరుగుతుందని దీన్ని నివారించేందుకు ఎన్నారైలు తమ సంపాదనలో కొంత భాగాన్ని స్వంత గ్రామాల అభివృద్ధికి వెచ్చించాలని సూచించారు. గన్నవరం నియోజకవర్గంలోని 84 గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో యువకులు విదేశాల్లో స్థిరపడ్డారని వారిలో ప్రతి ఒక్కరూ కనీసం వెయ్యి డాలర్ల చొప్పున ఇచ్చినా గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పరంగా దేశంలోనే మొదటి స్థానంలో నిలపవచ్చని అభిప్రాయపడ్డారు. గతంలో వైద్యశాలలు, విద్యాసంస్థలు దాతల సాయంతోనే నడిచేవని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వాలు వచ్చిన కొత్తలో దాతలు ఇచ్చిన భూముల్లోనే ప్రభుత్వ భవనాలు నిర్మించేవారని తెలిపారు. కొందరు కుటుంబ సభ్యుల కన్నా డబ్బును ఎక్కువగా ప్రేమిస్తున్నారని ఈ పద్ధతి సరికాదన్నారు. బిబి.గూడెం గ్రామస్తులను ఆదర్శంగా తీసుకొని దాతలు ముందుకు వచ్చి గ్రామాల అభివృద్ధిలో పాలుపంచు కోవాలని కోరారు. గ్రామంలో పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణ స్థల దాతలు కాట్రగడ్డ వెంకట నారాయణ, వేమూరి గోపాలరావు కుటుంబ సభ్యులను, భవన నిర్మాణానికి రూ. 25 లక్షలు విరాళంగా ఇచ్చిన డాక్టర్ బోయపాటి రాజేంద్ర లక్ష్మీ ప్రసాద్, రూ.పది లక్షల విరాళం ఇచ్చిన నాగళ్ళ విజయలక్ష్మి ( పద్మావతి ), రూ. 3 లక్షల చొప్పున విరాళం ఇచ్చిన మాజీ సర్పంచ్ బోయపాటి బసవపూర్ణయ్య (నల్లబాబు), పిఎసిఎస్ అధ్యక్షులు బోయపాటి బుల్లయ్య లను ఈసందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, గ్రామ సర్పంచ్ దొప్పలపూడి జయలక్ష్మి, ఎంపీటీసీ మోరం నాగరాణి, ఏ.ఎం.సీ మాజీ చైర్మన్ కోటగిరి వరప్రసాద్, మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, జనసేన నాయకులు చిమట రవివర్మ, సురేంద్ర, టిడిపి నాయకులు పడమట రంగారావు, పోలవరపు శ్రీనివాస్, కంచర్ల సూర్యప్రకాష్, మేడేపల్లి రమ, యనమదల సతీష్, కాట్రు రమేష్, మాచినేని సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలాంబ తల్లిని దర్శించుకున్న యార్లగడ్డ



**ఉంగుటూరు,నవంబర్ 26 (వార్తాప్రభ) :** ఉంగుటూరు మండలం మానికొండ గ్రామంలోని బాలాంబ తల్లి అమ్మవారి ఆలయంలో ప్రభుత్వ విప్,గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ఆలయ 44 వ వార్షికోత్సవ సందర్భంగా ఆలయానికి వచ్చిన యార్లగడ్డ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు యార్లగడ్డ కు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వెంట మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, కొలుసు రవీంద్ర, గన్నవరం ఏఎంసి ఉపాధ్యక్షులు కొండేటి వెంకటేశ్వరరావు, తెలుగు రైతు జిల్లా నాయకులు మొవ్వ వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులకు కుందేటి చంద్రశేఖర్, ఆరికట్ల రవికుమార్, ఎడ్లపల్లి సాయిబాబు, బెజవాడ నాగేశ్వరరావు, షేక్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సహాయకురాలి పోస్టులకు దరఖాస్తులకు ఆహ్వానం

**పెడన,నవంబర్ 26 (వార్తాప్రభ) :** ఐసిడిఎస్ బందరు ప్రాజెక్టు పరిధిలోని పలు గ్రామాలలో అంగన్వాడి పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ప్రాజెక్ట్ సీడీపీఓ కె గ్లోరీ ఈ మేరకు బుధవారం నోటిఫికేషన్ జారీ చేశారు. ఈనెల 27 నుంచి వచ్చే నెల ఆరో తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చు. పూర్తి చేసిన దరఖాస్తులను బందర్ లోని ఐసిడిఎస్ కార్యాలయంలో అందజేయాలి. బందరు మున్సిపాలిటీ బందరు మండలం గూడూరు మండలంలో సహాయకురాలి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. బందరుకు సంబంధించి రుస్తుం బాధ (ఓసీ )చింతగుంటపాలెం( ఎస్ టి) అంగన్వాడిలో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. బందరు మండలం ఎస్ఎన్ పురం (ఎస్ సి ) గూడూరు మండలం కప్పలదొడ్డి ( బీసీ బి )కంకటావ( ఓసీ ) కంకటావ( ఎస్ సి )చిట్టి గూడూరు బీసీ బి కంచ కోడూరు (ఓసీ )ఆకుమర్రు(బీసీ బి) అంగన్వాడిలో పోస్టు ఖాళీగా ఉన్నాయి. పదవ తరగతి పాస్ అయి ఉండి 21 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాలు లోపు వారు అర్హులు.

# ఎత్తిపోతల పథకాన్ని పునఃప్రారంభించిన ఎమ్మెల్యే



**పెనుగంచిప్రోలు, నవంబర్ 26 (వార్తాప్రభ) :** జగ్గయ్యపేట నియోజకవర్గంలోని పెనుగంచిప్రోలు గ్రామంలో మున్నేరు ఏటి ఒడ్డున గల ఎత్తిపోతల పథకం గత సంవత్సరం సెప్టెంబర్లో కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్నది. పథకంలో ఉన్న మోటర్లు పూర్తిగా పాడైపోవడంతో రైతులకు నీటిపారుదల సమస్యలు ఎదురయ్యాయి. ఈ సమస్యను స్థానిక రైతు నాయకులు మరియు రైతులు కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య దృష్టికి తీసుకురాగా, ఎమ్మెల్యే వెంటనే రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించారు. వారి కోరికపై రాష్ట్ర ప్రభుత్వం అత్యవసరంగా మైనింగ్ ఫండ్స్ నుండి ?12 లక్షలు మంజూరు చేసింది. ఈ నిధులతో పాడైన సామగ్రిని మరమ్మతు చేసి, ఎత్తిపోతల పథకాన్ని పూర్తిగా పునరుద్ధరించారు. బుధవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా పథకాన్ని పునఃప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎత్తిపోతల పథకం చైర్మన్ నూతలపాటి కృష్ణ, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు,మాజీ జెడ్ పిటిసి గజ్జి కృష్ణమూర్తి యాదవ్.షేక్ ఆజాద్, కంభం చిరంజీవి, కంచిపోగు రవి, చే ని కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల ఉన్నత పాఠశాల లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**పెనుగంచిప్రోలు, నవంబర్ 26 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలోని స్వామి పుల్లయ్య మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం నక్కా బాబూరావు ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ అమెరికా కెనడా ఐర్లాండ్ వంటి అనేక దేశాల పాలనా వ్యవస్థలను అధ్యయనం చేసి రూపొందించిన భారత రాజ్యాంగం చాలా ఆదర్శప్రాయమని బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం నక్కా బాబూరావు అన్నారు. బుధవారం స్థానిక స్వామి పుల్లయ్య మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులు తో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా హెచ్ఎం బాబురావు మాట్లాడుతూ రెండు సంవత్సరాల పదకొండు నెలల పద్దెనిమిది రోజులపాటు అధ్యయనం చేసి రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందని వివరించారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు లగడపాటి శ్రీదేవి రాజ్యాంగం ఏర్పాటు గురించి మాట్లాడిన విధానం ఉపాధ్యాయులను, విద్యార్థులను ఆకట్టుకుంది. వ్యాయామ ఉపాధ్యాయులు వేగినటి వెంకటరమణ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో ముక్కా సత్యనారాయణ, రాఘవరావు, నల్లూరి పద్మ ,పాకలపాటి ఉష, త్రివేణి ,స్వాతి శిల్ప, ప్రమీల ,స్వర్ణలత, వాణి తదితరులు పాల్గొన్నారు. ఉదయం పూట మొత్తం తరగతి గదుల్లోని ఐఎఫ్పి ప్యానల్స్ లో రాజధాని లో జరుగుతున్న మాక్ అసెంబ్లీని పిల్లలకు చూపించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188